

కుళ్లిన గుడ్లను పరిశీలిస్తున్న సీడీపీవో (ఫైల్)

అంగన్‌వాడీ కేంద్రాల్లో..

ఇష్టారాజ్యం!

- కాలం చెల్లిన పప్పులు, కోడి గుడ్ల పంపిణీ
- అస్వస్థతకు గురవుతున్న విద్యార్థులు, గర్భిణులు
- వత్తాసు పలుకుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏజెన్సీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కాలం చెల్లిన గుడ్లు, పప్పులు, పలుచటి పాలను విద్యార్థులకు, గర్భిణులకు అందజేస్తున్నారు.

వివరాలు 2వ పేజీలో..

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



20
కామారెడ్డి
బుధవారం 9 ఆగస్టు 2017



(ఫైల్)

8

ముఖ్యమంత్రితో..

ముఖాముఖి!

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

రైతుల సమస్యలు.. పంటలను ఎలా సాగు చేయాలి..? పండించే పంటలకు ఎలాంటి మద్దతు ధర కేటాయించాలి.. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను ఎలా ఉపయోగించుకోవాలి..? అనే దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రైతులతోనే చర్చించనున్నారు. 'రైతులతో సీఎం కేసీఆర్ ముఖాముఖి' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి వంద మంది చొప్పున రైతుల జాబితాను ప్రభుత్వం సేకరిస్తోంది. జిల్లా నుంచి వంద మంది అనుభవజ్ఞులైన రైతుల జాబితాను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేసి రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్‌కు పంపించారు.

- త్వరలోనే జిల్లా రైతులతో సీఎం సమావేశం
- ముఖాముఖికి ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- జిల్లాలో వంద మంది రైతన్నల జాబితా సిద్ధం
- జాబితాను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు పంపిన జిల్లా అధికారులు
- త్వరలోనే ముఖాముఖి తేదీని ఖరారు చేసే అవకాశం
- జిల్లాలో వంద రైతు వేదిక భవనాలు
- ఒక్కో భవనానికి రూ.5లక్షల కేటాయింపు
- భవన నిర్మాణాలకు స్థల పరిశీలనలో రెవెన్యూ అధికారులు

కరుణించిన

వరుణుడు

- ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన వర్షం జల్లులు
- ఆరుతడి పంటలకు ఎంతో మేలు
- జిల్లాలో లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటల సాగు
- భారీ వర్షాలు కురిస్తే కానీ వరి పంటలు గట్టెక్కే పరిస్థితులు లేవు
- జిల్లాలో అత్యధికంగా గాంధారిలో 40.4 మి.మీల వర్షపాతం
- జిల్లా వ్యాప్తంగా 232.8 మి.మీలు కురిసిన వర్షం

8

ఈ సీజన్‌లో ముందస్తుగా తొలకరి పలకరించినప్పటికీ.. ఆ తర్వాత చెదురు ముదురు వర్షాలు పడ్డాయే తప్ప భారీ వర్షాలు లేకపోయాయి. గత నెల రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు వేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షపు జల్లులు రైతుల్లో ఆశలు రేపాయి. ముఖ్యంగా వాడిపోతున్న ఆరుతడి పంటలకు ఈ జల్లులు జీవం పోసినట్లయ్యింది.

50 ఏళ్ల తరువాత

సాగుకు శ్రీకారం



మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో సాగవుతున్న కంది పంట

- మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో చురుకుగా భూమి అభివృద్ధి పనులు
- 150 ఎకరాల్లో అభివృద్ధి పనులు పూర్తి
- సాగులోకి వచ్చిన భూములు
- కలెక్టర్ కృషి ప్రశంసనీయం

20

పోచంపాడుకు

నేడే సీఎం రాక

- రాత్రి 9 గంటలకు పోచంపాడుకు చేరుకోనున్న కేసీఆర్
- సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి నుంచి నేరుగా గెస్ట్‌హౌస్‌కు రానున్న ముఖ్యమంత్రి
- హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు
- సీఎం బస కోసం ఎస్సారెస్పీ గెస్ట్‌హౌస్ ముస్తాబు
- భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు

7

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం రాత్రే నిజామాబాద్ జిల్లాకు చేరుకోనున్నారు. సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి నుంచి రోడ్డు మార్గం ద్వారా రాత్రి 8.30 గంటల నుంచి 9 గంటలలోపు సీఎం కేసీఆర్ ఎస్సారెస్పీకి అతిథి గృహానికి చేరుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు అధికారులు హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం బస కోసం గెస్ట్‌హౌస్‌ను ముస్తాబు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తాం

● జుక్కల్ నియోజకవర్గ ఏడీఈ శ్రీనివాస్‌గౌడ్

వ్యవసాయ రంగానికి యాసంగిలో 24 గంటల విద్యుత్‌ను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జుక్కల్ నియోజకవర్గ ఏడీఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 19వేల 310 వ్యవసాయ రంగ కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్లకు యాసంగి నుంచి త్రీఫేజ్ విద్యుత్‌ను 24 గంటల పాటు అందిం చేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. దారిద్ర్య రేఖ కింద ఉన్న కుటుంబాలకు రూ.125లకే విద్యుత్ మీటరును అందిస్తు న్నామని మంగళ వారం 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఏడీఈ వివరించారు.



ఆంధ్రజ్యోతి: వ్యవసాయ రంగానికి 24గంటల పాటు త్రీఫేజ్ కరెంటును ఎప్పటి నుంచి అమలు చేస్తున్నా రు?

ఏడీఈ : వ్యవసాయ రంగానికి వచ్చే యాసంగిలో 24 గంటల పాటు విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 6 మండలాల్లో 19,310 వ్యవసాయ రంగ కనెక్షన్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం వ్యవసాయ రంగానికి ఎన్ని గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్ నందిస్తున్నారు.?

ఏడీఈ : వ్యవసాయ రంగానికి ప్రస్తుతం 12 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్‌నందిస్తున్నాం. ఉదయం 9 గంటలు, రాత్రి 3 గంటల పాటు విద్యుత్‌నందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయి? ఈ మండలాలలో దారిద్ర్యరేఖకు కింద ఉన్న కుటుంబాలకు రూ.125కు ఎం త మందికి విద్యుత్ కనెక్షన్ అందించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, జుక్కల్, పెద్ద కొడప్గల్, బిచ్కుంద, మద్నూర్ మండలాల్లో ఇప్పటివరకు 1,388 మంది నిరుపేదలు విద్యుత్ కనెక్షన్ కోసం రూ.125 చెల్లించి దరఖాస్తు చేసు కున్నారు. ఈ పథకం ఈ నెల 15వ తేదీ వరకు అమలులో ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి ఎంత మంది విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు?. ఎంతమందికి క నెక్షన్లు ఇచ్చారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 879 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, 509 మంది రైతులకు కనెక్షన్లు ఇచ్చాం. మరో 370 మందికి కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలోని ఆరు మండలాలలో విద్యుత్ అక్రమ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి? ఎన్నింటిని పరిష్కరించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 10వేల అక్రమ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 2వేల కనెక్షన్లను రెగ్యులరైజ్ చేశాం. మరో 8వేల కనెక్షన్లు రెగ్యూలర్ చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గ పరిధిలో ఉన్న 22, 33/11కేవీ సబ్‌స్టేషన్‌లలో ఎక్కడెక్కడ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను బిగించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని 22 సబ్ స్టేషన్‌లకు గాను నిజాంసాగర్ మండలంలో అచ్చంపేట, మల్లూర్, 33/11కేవీ సబ్ స్టేషన్‌లలో 3.5ఎంవీఏలను బిగించాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా? నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత మంది విలేజ్ వర్కర్లను నియమించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఏఎల్ఎం, జేఎల్ఎం పోస్టులు 50 ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం నియోజకవర్గంలోని గ్రామాల్లో 26 మంది విలేజ్ వర్కర్లను నియమించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో లోవోల్టేజీ సమస్యలు ఉన్నాయా? లోవోల్టేజీ సమస్యల నివారణకు చర్యలు చేపట్టారా?

ఏడీఈ : నియోజకవర్గంలోని 22 సబ్‌స్టేషన్‌లలో లోవోల్టేజీ సమస్య నివారణకు 1.2 ఐఎంవీఏఆర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలోని ఏ సబ్‌స్టేషన్‌లలో కూడా లోవోల్టేజి సమస్య లేదు.

- నిజాంసాగర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏజెన్సీల ఇష్టారాజ్యం

❖ కాలం చెల్లిన పప్పులు, కోడిగుడ్ల పంపిణీ ❖ అవస్థలు పడుతున్న విద్యార్థులు ❖ వత్తాసు పలుకుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

ఫోకస్





కాలం చెల్లిన కంది పప్పును సరఫరా చేసిన దృశ్యం (ఫైల్)

గాంధారి: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏజెన్సీల నిర్వాహకులు కాలం చెల్లిన పప్పులతో పాటు కోడి గుడ్లు, పలుచటి పాలు సరఫరా చేస్తూ సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. గాంధారి మండలంలో కొద్ది రోజుల క్రితం సోమవారం తండాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వడ్డించే కోడిగుడ్డు ఉడికిన తర్వాత దాన్ని బండకు కొట్టినా పగలకపోవడంతో తండా వాసులు ఈ గుడ్లు చైనాకు సంబంధించినవని ఫిర్యాదు చేయడంతో అంగన్‌వాడీ సీడీపీవోతో పాటు సూపర్ వైజర్లు అక్కడికి వచ్చి గుడ్లను పరిశీలించారు. అక్కడ ఆ గుడ్లు కాలం చెల్లినవిగా భావించారు. దీంతో పాటు మండలంలోని ముద్దేళ్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన గుడ్లను విద్యార్థులకు పెట్టబోతే అక్కడే ఉన్న గ్రామస్థులు, సర్పంచ్ అంగన్‌వాడీ కార్యకర్తను నిలదీశారు. అదే సెంటర్‌లో కాలం చెల్లిన కంది పప్పును విద్యార్థులకు వండుతుండడంతో వెంటనే గ్రామస్థులు నిలదీసి సీడీపీవో సునందకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సీడీపీవో అంగన్‌వాడీ కార్యకర్తను నిలదీశారు. కాలం చెల్లిన పప్పును ఎందుకు విద్యార్థులకు పెడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేసి జిల్లా అధికారులకు రిపోర్టు పంపించారు. సీడీపీవోలాగా మండలంలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఏజెన్సీల నిర్వాహకులకు వత్తాసు పలకడంతో నాసిరకం గుడ్లను, పప్పులను సరఫరా చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి రిజిస్ట్రర్‌లో ఉన్న సంఖ్య కంటే తక్కువ మంది పిల్లలు వచ్చినా ఎక్కువగా వచ్చినట్లు నమోదు చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీలు సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిజాంసాగర్‌పైనే అన్నదాత ఆశలు!

❖ నీరు లేక వెలవెలబోతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్: ఖరీఫ్ సీజన్ మరో నెలరోజుల్లోగా ముగియనుండడంతో వరుణుడు కరుణించక వర్షపు మబ్బులు ముఖం చాటేశాయి. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్ముకున్న అన్నదాతలకు నిరాశ ఎదురవుతోంది. యాసంగిలో పుష్కలంగా సిరులు పండించుకున్న రైతాంగానికి ఈ యేడాది కన్నీరే మిగులుతుందేనేమోనని నిరాశకు లోనవుతున్నారు. ఖరీఫ్ సీజన్ చివరి మాసంలోలైనా వర్షాలు కురవకపోతే తమ భవితవ్యం ప్రశ్నార్థకంగానే మిగులుతోందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ గత సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో కురిసిన భారీ వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులో పూర్తినీటి సామర్థ్యం చేరుకుని, ఎగువ ప్రాంతాల నుంచి అధికంగా వచ్చిన వరద నీటిని మంజీరా నదిలోకి దాదాపు 75టీఎంసీల నీటిని విడుదల చేశారు. యాసంగిలో ఎన్నడు లేని విధంగా నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అయిన బాల్కొండ చివరి ఆయకట్టు వరకు 2లక్షల 8వేల ఎకరాలకు సాగు నీటిని అందించారు. యాసంగిలో ఆయకట్టు రైతాంగం సిరులు పండించుకుని అధిక దిగుబడులు సాధించారు. రైతంగానికి సెప్టెంబరు, అక్టోబరు మాసాలు కలిసి రావడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 14 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం నిండుగా ఉండాల్సిన ప్రాజెక్టు అడుగంటిన సామర్థ్యంతో బోసిపోతోంది. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405 అడుగులకు గాను 1380.20అడుగుల నీటి సామర్థ్యం కలిగి ప్రస్తుతం 1.331టీఎంసీల నీటి నిల్వ ఉంది. నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సింగూరు ఎగువ ప్రాంతంలో కూడా వర్షాలు కురవకపోవడం గమనార్హం. ఆ ప్రాజెక్టులో గత సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో కురిసిన భారీ వర్షాలకు పూర్తి నీటి నిల్వలు చేరాయి. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 29టీఎంసీలకు గాను17.753టిఎంసీల నీరు నిల్వ ఉంది. ఆ ప్రాజెక్టు నుంచి ఆందోల్ నియోజకవర్గానికి 75వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తున్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు



ప్రాజెక్ట్ వాచ్

గాయత్రి జపం విశిష్టత ఏమిటీ?

ఆధ్యాత్మికం

బాన్సువాడ టౌన్: గాయత్రి మాత అచ్చం అమ్మలాగా లాలించే దేవత. గాయత్రి మంత్రమే ఆ అమ్మకు ప్రతిరూపం. గాయత్రి మంత్రంలో ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క శక్తి, ఒక్కొక్క తత్వం ఉంటుంది. ఈ మంత్రంలో 24 అక్షరాలు ఉంటాయి. ఒక్కొక్క అక్షరం అద్భుత శక్తి నిధి. ఈ గాయత్రి మంత్రం జపం వల్ల ఆయువు, వర్ఛస్సు, లక్ష్మీ కటాక్షం ప్రాప్తిస్తాయని, సంతాన, ధన, ధాన్య సంతృప్తి కలుగుతుందని ఓ మహార్షి చెప్పారు. ఒక్కసారి భూలోకమంతటా 12 సంవత్సరాలు కరువు, కాటకాలు సంభవించినప్పటికీ గౌతమ మహార్షి చేసిన గాయత్రి జపం వల్ల ఆయన ఆశ్రమ ప్రాంతం మాత్రం సుభిక్షంగా, సశ్యశామలంగా ఉండిం దంట. గాయత్రి మంత్రాన్ని జపిస్తే అంతా శుభమే జరుగుతుందని పండితులు చెబుతున్నారు.

LEADER Voice

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వ్యవసాయ కార్మికులకు వర్తింపజేయాలి

- దుబాస్ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు, కామారెడ్డి

లీడర్ వాయిస్



బాన్సువాడ టౌన్ : ప్రభుత్వ సంక్షేమ పథ కాలన్ని వ్యవసాయ కార్మికులకు వర్తింపజే యాలి. వ్యయసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజుల ప ని దినాలు కల్పించాలి. అంతే కాకుండా రోజు వారి కూలీ 400 రూపాయలు చెల్లించాలి. వ్యయసాయ కార్మికులకు ప్రత్యేకమైన శాసనం ఏర్పాటు చేయాలి. రెక్కాడితో కానీ డొక్కాడని కార్మికులకు ప్రభుత్వం పని భద్రత, వైద్య సౌక ర్యాలు, ఇన్సూరెన్స్ అందజేయాలి. వ్యవసాయ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

గ్రామాల్లో వెలగని జ్యోతి

● పథకాన్ని ప్రారంభించి రెండేళ్లైనా గ్రామాల అభివృద్ధికి అందని నిధులు ● గ్రామాల్లో రాజ్యమేలుతున్న సమస్యలు

మద్నూర్: మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గ్రామజ్యోతి పథకం ప్రారంభించి రెండేళ్లైనా గ్రామాలకు అభివృద్ధికి మాత్రం నిధులు అందలేదు. గ్రామజ్యోతి పథకంలో తమ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెంది ఎటువంటి సమస్యలు ఉండదని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. ప్రభుత్వం ఏదైనా పథకాన్ని ప్రవేశపెట్టి అందులో ప్రజలను భాగస్వాములను చేస్తే దాని వల్ల వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉండడం సహజం. కానీ పథకాన్ని ప్రారంభించి అన్నీ వర్గాల ప్రజలను అందులో మిళితం చేసినా ఫలితాలే కనపించలేదంటే ఆ పథకంపై పర్యవేక్షణ అమలు తీరు ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఇటువంటి కోవాలోకి చేరింది గ్రామజ్యోతి పథకం. మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛ గ్రామాల లక్ష్యం



గా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2015ఆగస్టు 17న గ్రామజ్యోతి పథకాన్ని ప్రారంభించింది పథకం ప్రారంభించి ఆగస్టు 17, 2017నాటికి రెండు సంవత్సరాలు కాబోతుంది. ఈ రెండేళ్లలో మళ్లి గ్రామ జ్యోతి పథకం పేరెత్తితే వొట్టు. ఒక పైసా కూడా ఇంత వరకు రాలేదు.ఈ పథకం ప్రారంభించిన మొదట్లో గ్రామసభలు నిర్వహించి ఆయా గ్రామాలకు కావలసిన నిధుల గురించి రాసుకున్న అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఒక మద్నూర్ మండలానికి కోటి రూపాయలు కావాలనే సరికి ప్రభుత్వం కూడా వెనుకంజ వేసినట్లు తెలుస్తుంది. గ్రామజ్యోతిలో వచ్చిన నిధులను ఖర్చుచేయడానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. విద్య,వైద్యం, తాగునీరు, వ్యవసాయం, పారిశుధ్యం, పశుసంవర్ధక శాఖా తదితర ఏడు అంశాలపై గ్రామ కమిటీలను నియమించారు. మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా 38 గ్రామాలున్నాయి. గ్రామ జ్యోతి పథకంలో భాగంగా ఒక్కో గ్రామ పంంచాయతీకి ఏడు కమిటీల చొప్పున మొత్తం 166 కమిటీలను ఏర్పాటు చేశారు. ఎన్ని కమిటీలను ఏర్పాటు చేసిన గ్రామజ్యోతి పథకం అమలు కాకపోవడంతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయి.

ఏటీఎం కార్డులను మార్చుతూ డబ్బులు డ్రా చేస్తున్న వ్యక్తి అరెస్టు

● రూ.50వేల నగదు స్వాధీనం ● పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్

కామారెడ్డి: ఏటీఎం కేంద్రాల వద్ద కాపుకాస్తు ఏటీఎంలతో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చే వారికి సహాయం చేస్తున్నట్లుగా నటిస్తూ వారికి ఏటీఎం కార్డులు తీసుకోని వేరే కార్డు ఇచ్చి వెళ్లిన తర్వాత ఏటీఎంల నుంచి డబ్బులు డ్రా చేస్తూ మోసానికి పాల్పడుతున్న వ్యక్తిని మంగళవారం కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకోని అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్‌హెచ్ వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. గత 2 నెలల క్రితం నుంచి తాడ్వాయి, కామారెడ్డి ,నిజామాబాద్ ప్రాంతాల్లో ఏటీఎం వద్ద ఉంటూ ఏటిఎం కార్డులు ఉపయోగించుట తేలియని వారిని గమనించి వారికి ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేయిస్తానని వారి ఏటీఎం కార్డు తీసుకోని పిన్ నంబర్ తెలుసుకోని వారికి వేరే ఏటీఎం కార్డు ఇచ్చి వారి ఖాతాల నుంచి డబ్బులు డ్రా చేస్తున్న వ్యక్తిని కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టణ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వారిని చూసి పరారు అవుతుండగా గమనించిన పోలీసులు అతనిని పట్టుకోని విచారించగా నిజామాబాద్ పద్మానగర్‌కు చెందిన మంచికట్ల విజయ్‌కుమార్‌గా తెలిపినారు. కామారెడ్డిలో ఒక ఏటీఎం నుంచి రూ.46,590 మరో ఏటీఎం నుంచి రూ.38,500, తాడ్వాయిలో 33వేలు, నిజామాబాద్‌లో రూ.25,500, మరో ఏటీఎం రూ.10వేలు డ్రా చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్దనుంచి కామారెడ్డిలో రెండు సార్లు డ్రా చేసుకున్న రెండు కేసుల్లో మొత్తం రూ.50 వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఇతడిని కానిస్టేబుల్ గణపతి, నిలేష్ లుపట్టుకోని అప్పగించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు శోభన్‌బాబు, రాజుగౌడ్, ఏఎస్సై రాములు, గణపతి, నీలేష్‌లు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లతో పోలీసులు

గుట్కా అమ్ముతున్న ఇద్దరి అరెస్టు..

కామారెడ్డిలో అక్రమంగా నిల్వ ఉంచి గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకోని వారి వద్ద నుంచి రూ.1.50లక్షల విలువ చేసే 9 బ్యాగ్‌ల గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్‌హెచ్ వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఎస్‌హెచ్‌వో శ్రీదర్‌కుమార్ వివరించారు. కామారెడ్డి పట్టణంలో రాజరాజేశ్వరీ కిరాణ దుకాణానికి చెందిన కిరణ్ అనే వ్యాపారిని 3 బ్యాగుల గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కామారెడ్డి కాలభైరవ కిరాణ దుకాణంలో 6 బ్యాగుల గుట్కా-ప్యాకెట్లతో పాటు యజమాని సంతోష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుతో పాటు పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి రూ.1.50ల విలువ గల గుట్కా ప్యాకెట్లను, ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు.

అమరుల స్పూర్తి యాత్ర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డిటౌన్: ఈనెల 11, 12వ తేదీల్లో రాష్ట్ర టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కొదండరామ్ 4వ దశలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న అమరుల స్పూర్తి యాత్ర కార్యక్రమ వాల్ పోస్టర్లను మంగళవారం కామారెడ్డి టీ జేఏసీ చైర్మన్ జగన్నాథం విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో రెండు రోజుల పాటు కొదండరాం ఆధ్వర్యంలో అమరుల స్పూర్తి యాత్ర జరుగుతుందని ఈ యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నర్సింహరెడ్డి, అడ్వకేట్ జేఏసీ నాయకులు సిద్ధిరాంలు, ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, టీవీయూవీ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లింగంపేటలో..

లింగంపేట : ఈనెల 11న తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నాల్గో విడత అమరుల స్పూర్తియాత్రలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న యాత్రను విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ నిజ్జని రమేష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం మండల కేంద్రంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు జగన్నాథం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి, టీడీపీ రాష్ట్ర నాయకుడు బద్ద లక్ష్మయ్య, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ నాయక్, పీడీఎస్‌యూ రాష్ట్రనాయకుడు రవీందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాను, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.


కలప స్వాధీనం

మాచారెడ్డి: మండలంలోని సోమార్‌పేట గ్రామ పరిధిలోని నక్కల గుట్ట తండాలో మంగళవారం ఆక్రమంగా తరలిస్తున్న టేకు, కలపను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. తండాలో ట్రాక్టరుపై ఆక్రమంగా టేకు, కలపను తరలిస్తున్నారన్నా సమాచారం మేరకు ఉదయం రైడ్ చేసి టేకు కలప ఉన్న ట్రాక్టరును పట్టుకోని సీజ్ చేసినట్లు ఎఫ్ఆర్‌వో అంబర్‌సింగ్ తెలిపారు.ఈ టేకు విలువ రూ.50వేలు ఉంటుందని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న టేకు కలపతో అధికారులు

ప్రాజెక్టుల సమాచారం




	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.20	90.31	9.435	0	300
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,300
వెండి	10 గ్రాములకు	రూ.	410

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	బాహుబలి 2
దర్శన్	..	గౌతమ్‌నంద

వేతనాల పెంపు కోసం

29, 30న బల్దియా కార్మికుల సమ్మె

● ఇన్‌చార్జి కమిషనర్‌కు సమ్మె నోటీసు అందించిన కార్మిక సంఘాలు



ఇన్‌చార్జి కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

కామారెడ్డిటౌన్: మున్సిపల్ విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని ఈనెల 29, 30 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు దిగుతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం సమ్మె విషయమై మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్, ఆర్డీవో శ్రీను ఈ సందర్భంగా సమ్మె నోటీసును అందజేశారు. జీహెచ్ఎంసీ తరహాలో పెంచినట్లుగా తమకు జీవో నం.14 ప్రకారం కేటగిరిని బట్టి వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేసినట్లుగానే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలను ఖచ్చితంగా నిర్వహించాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ కార్మిక జేఏసీ సంఘాలు సీఐటీయూ, ఏఐటీయూసీ. ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఎంఎస్, హెచ్‌యంఎస్, ఏఐయూటియూసి, టీయన్‌టీయూసి ఆధ్వర్యంలో ఈ సమ్మెను చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెకు అనుమతి ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు.

17న 'బీడీ పరిశ్రమ.. జీఎస్టీ ప్రభావం'పై జిల్లా సదస్సు

కామారెడ్డిటౌన్:ఈనెల 17న బీడీ పరిశ్రమ జీఎస్టీ ప్రభావంపై జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి బీడీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. మంగళవారం తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల బీడీ పరిశ్రమపై 28శాతం, తునికాకుపై 18శాతం, పోగాకుపై 8శాతం జీఎస్టీ విధంచడంతో బీడీ పరిశ్రమలో కార్మికులు ఉపాధి కొల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

'వేధింపులకు గురి చేస్తే షీటీంకు ఫిర్యాదు చేయండి'

కామారెడ్డి: ఎవరైనా వేధింపులకు గురిచేస్తే విద్యార్థినులు షీటీంకు ఫిర్యాదు చేయవచ్చని కామారెడ్డి ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ అన్నారు. మంగళవారం కామారెడ్డి వశిష్ట డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల షీటీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులకు కళాశాలలోనే కాకుండా ఇంటి వద్ద అయినా, బస్టాండు, రైల్వేస్టేషన్, థియేటర్ల వద్ద వేధింపులకు గురిచేస్తే షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. షీటీంకు ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచి వేధింపులకు పాల్పడినవారిని గుర్తించి కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైతే కేసులు నమోదు చేస్తామన్నారు.

భవనాలు నిర్మించరు.. మరమ్మతులు చేయరు..!

● పాత పాఠశాల గదుల్లో బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న విద్యార్థులు



ఉగ్రవాయిలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

జర దేఖో!!



అడ్లూర్‌లో ఇలా..

కామారెడ్డి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు భోజనాలు అందుతున్నాయని గొప్పలు చెప్పుకునే ప్రజాప్రతినిధులు, అధికారులకు శిథిలావస్థలో ఉండి ఎప్పుడు కూలిపోతాయో, ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని ఆందోళన చెందుతున్న విద్యార్థుల పరిస్థితులు కనిపించడం లేదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామంటారే తప్పితే ఎక్కడ చూసినా సగం వరకు పాఠశాలలు పాడుబడిన భవనాల్లోనే దర్శనమిస్తున్నాయంటున్నారు. ఒక్కో విద్యార్థికి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి విద్యను అందిస్తున్నామంటున్న అధికారులకు పాత భవనాలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో పాత భవనాలు ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. శిథిలావస్థకు చేరిన మండలంలోని అడ్లూర్, ఉగ్రవాయి, గర్గుల్, ఇస్రోజివాడి తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఇక్కడ కొత్త భవనాలు నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా పాత భవనాల్లోని పాఠశాలల్లో వర్షాలు పడితే సెలవులు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే కొత్త భవనాలను నిర్మించాలని కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

రూ.96.18 లక్షల వ్యవసాయ రుణాల రీషెడ్యూల్



మోహన్‌రావు, పీఏసీఎస్ సీఈవో కామారెడ్డి

ఆంధ్రజ్యోతి : రుణమాఫీ జరిగిన రైతుల రుణాలను రీ షెడ్యూల్ చేశారా?

సీఈవో : 711 మందికి రుణమాఫీ రాగా వారికి సంబంధించిన రుణమాఫీ డబ్బులు రూ.96 లక్షల 18 వేల 400లు వాపస్ చేసి రీ షెడ్యూల్ చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : కొత్తగా ఎంత మందికి రుణాలు ఇచ్చారు?

సీఈవో : కొత్తగా 72 మందికి రూ.30 లక్షల 88 వేల 500లు రుణాలు పంపిణీ చేశాం. అంతేగాకుండా ఇద్దరు రైతులకు ట్రాక్టర్లు సైతం అందజేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : ఈ ఖరీఫ్‌లో ఏఏ విత్తనాలు పంపిణీ చేశారు?

సీఈవో : ఖరీఫ్‌లో రైతులు విత్తుకోవడానికి వివిధ రకాల విత్తనాలను పంపిణీ చేశాం. 488 బస్తాల సోయా విత్తనాలు, 1030 బస్తాల వరి విత్తనాలు, పెసర్లు 140 బస్తాలు, మినుములు 170 బస్తాలు, కందులు 168 బస్తాలు, పెద్ద జనుములు 415 బస్తాలు, జీలుగ విత్తనాలు 203 బస్తాలు రైతులకు పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సారి ఏర్పాటు చేస్తారా?

సీఈవో : ప్రతీ సంవత్సరం లాగే ఈ ఏడు కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.ఈ ఏడు రబీలో కామారెడ్డితో పాటు ఉగ్రవాయి, గర్గుల్, ఇస్రోజీవాడి, చిన్నమల్లారెడ్డిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం కూడా ఇక్కడ ఏర్పాటు చేసేందకు చర్యలు తీసుకుంటున్నాం.

- కామారెడ్డి రూరల్

రైతుల కోసం అనేక కార్యక్రమాలు: విప్ గంప గోవర్దన్



బస్వాపూర్‌లో లబ్ధిదారులకు ట్రాక్టర్‌లను అందజేస్తున్న ప్రభుత్వవిప్ గంప గోవర్దన్

భిక్కనూరు: ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వవిప్ గంప గోర్దన్ అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్‌లో యంత్రలక్ష్మీ పథకం కింద లబ్ధిదారులకు మంజూరైనా సబ్సీడీ ట్రాక్టర్లను ప్రభుత్వవిప్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యంత్రలక్ష్మీ కింద చాలా మంది రైతులకు సబ్సీడీపై ట్రాక్టర్లను అందజెయ్యడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గోల్ల మల్లేషం, గోల్ల చిన్నయాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వవిప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, ఉపసర్పంచ్ కర్నాల మల్లేషం, నాయకులు పిప్పిరి ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, మద్ది స్వామి, గంగయ్య, దేవేందర్‌రెడ్డి, చంద్రం, రాంరెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామికి శ్రావణమాస ప్రత్యేక పూజలు

రామారెడ్డి: మండల కేంద్రంలోని ఇసన్నపల్లిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామి వారికి పర్వదినం సందర్భంగా ఉదయం నుంఏ వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు భజన కీర్తనలు ఆలపించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్‌గుప్తా, ఆలయ ప్రధాన పూజారులు శ్రీనివాస్ శర్మ, మనీష్ శర్మ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు తెరవే కవి సమ్మేళనం

కామారెడ్డిటౌన్: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో నేడు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గఫూర్ శిక్షక్, అల్లిమోహన్‌రాజ్‌లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు హైదరాబాద్ బుక్ ఫేయిర్ పుస్తక కేంద్రంలో సాయంత్రం 6:30కి ఈ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు వాచస్పతి సంస్మరణ సభ

కామారెడ్డి: జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ కవి, అష్టావధాని కీర్తిశేషులు డాక్టర్ అవధానం రంగనాథ వాచస్పతి సంస్మరణ సభ గురువారం సాయంత్రం 5 గంటలకు సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయచితం నటేశ్వర శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'రేషన్ కార్డుదారుల వివరాలు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలి'

దోమకొండ: రేషన్ కార్డు దారుల యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, కులము వివరాలను త్వరగా ఆన్‌లైన్ చేయాలని డీఎస్‌వో రమేష్ అన్నారు.మంగళవారం దోమకొండ, బీబీపేట్ మండలాల్లోని తహసీల్దార్ కార్యలయాలను పరిశీలించారు. లబ్ధిదారుల యొక్క వివరాలు ఇప్పటివరకు ఎంత మేరకు ఆన్‌లైన్ చేశారో అని ఆయా మండలాల తహసీల్దార్‌లను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తహసీల్దార్‌లు సాయిభుంజగరావు, బాబా షరీఫోద్దిన్, సీనియర్ అసిస్టెంట్, రేఖ, కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు ఉన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలి'

కామారెడ్డి రూరల్ : పల్లెల్లోని సమస్యలపై ప్రజల పక్షాన ఉండి వాటి పరిష్కారానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిద్ధిరాములు కోరారు. మంగళవారం కామారెడ్డి మండల బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పల్లె పల్లెకు బీజేపీ-ఇంటింటికి మోదీ అనే నినాదంతో పల్లెల్లోని ప్రజా సమస్యలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోరాటాలు చేయాల్సిన అవసరముందన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేనిచో గ్రామ స్థాయి, బూత్ స్థాయి నుంచి జాతీయ జెండాలను ఎగురవేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అవినీతి జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వినతి

కామారెడ్డి రూరల్ : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఫిరంగి రాజేశ్వర్ మాట్లాడుతూ...వర్గీకరణ ఉద్యమం గత 23 సంవత్సరాల నుంచి నిరవధికంగా కొనసాగుతూనే ఉన్నప్పటికీ పాలకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేత ధోరణి పాటిస్తున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును పెట్టి తమ నిజాయితీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాదిగల పట్ల మొండి వైఖరిని విడనాడి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పెట్టేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ శ్యాగ రాములు, పట్టణ అధ్యక్షుడు రాములు, బాగయ్య పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కేంద్రంపై ఒత్తిడి తేచ్చి పార్లమెంట్‌లో బిల్లు పెట్టె విధంగా కృషి చేయాలని ఎంఆర్పీఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ మండలాధ్యక్షుడు కొత్తొల యాదగిరి మాట్లాడుతూ ఎస్సీలలో 59 ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక.రాజకీయ రంగాలలో సమన్వయం కల్పించే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, ఉపాధ్యాక్షులు రాజనర్సు, ప్రధానకార్యదర్శి రాజయ్య, లింగం,లక్ష్మణ్,కిషన్, ఎల్ల య్య, నర్సింలు, పంగరాజు, సాయిలు పాల్గొన్నారు.

కురిసిన వర్షం.. ఆనందంలో రైతాంగం

తాడ్వాయి: మండలంలో సోమవారం రాత్రి వర్షం కురవడంతో రైతులు ఆనందంలో మునిగిపోయారు. మండలంలో ప్రధానంగా పత్తి, సోయాబీన్, మొక్కజోన్న, మినుము, పెసరా పంటలను వేసుకున్నారు. ఒక్కో ఎకరాకు రూ.15వేల నుంచి రూ.20వేల పెట్టుబడులు పెట్టారు. వర్షం కురవకపోవడంతో పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. దీంతో రైతులు తీవ్ర అంధోళనకు గురయ్యారు. కొన్ని గ్రామాల్లో మొక్కజొన్న పంట వాడిపోయే స్థితికి చెరుకుంది. ఒక్కసారిగా వర్షం కురవడంతో పంటలు బతికి బయటపడుతున్నాయని రైతులు రైతులు ఆనందంలో మునిగిపోయారు.

ఇంటర్వ్యూ

మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తున్నాం



గౌసొద్దీన్, పీఆర్ ఏఈ, గాంధారి

ఆంధ్రజ్యోతి : మండలంలో ఏయే పనులు జరుగుతున్నాయి?

ఏఈ : మండలంలో మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చే పనులు జరుగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : లింగంపేట రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రయాణీలు ఇబ్బంది పడుతున్నారు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు?

ఏఈ : గాంధారి మండల కేంద్రం నుంచి లింగంపేటకు వెళ్లే బీటీ రోడ్డు మధ్యలో కొంత పనులు చేపట్టాల్సి ఉంది. సదరు కాంట్రాక్టర్ పూర్తి చేస్తామంటున్నారు. కొద్ది రోజులు ప్రయాణీకులు ఓపిక పడితే లింగంపేట రోడ్డు నుంచి గుర్జాల్ గ్రామం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తవుతాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో పాత అంగన్వాడీ భవనాలకు ఎమైనా నిధులు మంజూరయ్యాయా?

ఏఈ: గాంధారి మండలంలో 14 అంగన్వాడీ భవనాలకు లక్ష రూపాయల చొప్పున బ్రహ్మణ్‌పల్లి, గుజ్జల్, జువ్వాడి, మేడిపల్లి, ముద్దేళి, నేరల్ తండా, పేట్ సంగెం, పోతంగల్, సర్వపూర్, సీతాయిపల్లి, ఉత్తునూర్, వజ్జపల్లి, యాచారం గ్రామాలకు మరమ్మతులు చేయిస్తాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటి వరకు ఆర్అండ్‌బీలో ఎన్ని బీటీ రోడ్లు మంజూరయ్యాయి?

ఏఈ: మండలంలోని మొత్తం బీటీ రోడ్ల రిన్యూవల్‌కు 7 కోట్ల 59 లక్షలు మంజూరయ్యాయి. కొత్తగా రోడ్లకు రూ.9.56 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

- గాంధారి

అధికారుల నిర్లక్ష్యం.. రోడ్లు అధ్వానం

- రహదారులు ధ్వంసమవుతున్నా పట్టించుకోని ఆర్అండ్‌బీ
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

జర దేఖో!!



తారు రోడ్డు కొట్టుకుపోయిన దృశ్యం



పక్కన మొరం వేయించకపోవడంతో ధ్వంసమవుతున్న రోడ్డు

గాంధారి: మెరుగైన రోడ్ల నిర్మాణానికి ప్రతీఏడు కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తున్నా పనులు చేపట్టడంలో సరైన నిబంధనలు పాటించక అధికారులు నిధులను వృథా చేస్తున్నారు. దీంతో నిధులు ఖర్చయిన రోడ్లు కొద్దికాలనికే రోడ్లు ధ్వంసమవుతున్నాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరకపోగా రోడ్లన్నీ అధ్వాన స్థితికి చేరుకుంటున్నాయి. మండలంలో ఆర్అండ్‌బీ పనితీరు పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా చేపట్టే రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అంశాలను పట్టించుకోవడం లేదు. ఎన్‌హెచ్44 నుంచి గాంధారి వయా రోడ్డు పరిస్థితి ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతుంది. రోడ్డు పరిధిలో మూడు కిలో మీటర్ల మేర 2013-14 సంవత్సరంలో కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణానికి అనుగుణంగా రెండు వైపుల మొరంతో కూడిన బర్మలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆటు మెరుగైన రవానతో పాటు బీటీ రోడ్డుకు రక్షణగా సరైన ఎత్తులో ఈ బర్మలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.కాంట్రాక్టర్లు తమకు ఉన్న నిధుల మేర తారు రోడ్డు నిర్మించి చేతులు దులుపుకున్నారు.తారు రోడ్డుకు ఇరువైపులా మొరం వేయకపోవడంతో రోడ్డు నుంచి ఏ మాత్రం పక్కకు దిగినా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.గత వర్షకాలంలో తారు రోడ్డును ఆనుకొని ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో బారీ వ్యయంతో నిర్మించిన తారు ధ్వంసమవుతుంది. ఉత్నూర్, బుర్గుల్ గ్రామాల మధ్య వేసిన తారు రోడ్డు అర కీలో మీటరుకు పైగా ధ్వంసమవుతుండగా తిప్పారం రోడ్డుకు సమీపంలో అదే పరిస్తితి కనిపిస్తుంది. మరో వైపు రోడ్డు భద్రతపై అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. గాంధారి, బుర్గుల్ గ్రామాల మధ్య ఉన్న తిప్పారం వాగు నది కాజ్వే పట్ల పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తుంది. కాజ్వే వద్ద ప్రమాదపు ములుపు కనిపిస్తుంది. అక్కడే లోతైన కాజ్వే ఉండడంతో తరుచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి.కాజ్వే వద్ద హెచ్చరిక బోర్డులు లేక కనీసం రక్షణగా రాళ్లను కూడా ఏర్పాటు చేయలేదు.బుర్గుల్ గ్రామం లోనూ ప్రమాదపు మలుపు ఉండగా బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదన దశలోనే ఉంది. ఉత్నూర్ గ్రామాల్లో సైతం రోడ్డుకు ఇరువైపుల మొరం కొట్టుకపోవడంతో వాహనాలకు ఇబ్బందులు ఎర్పడుతున్నాయి. ఇప్పటకైనా అధికారులు స్పందించి రోడ్ల మన్నికపై దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో సునంద

ఎల్లారెడ్డి టౌన్ : పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని ముర్రుపాలే శిశువుకు అమృతమని, తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని సీడీపీవో సునంద తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లి యొక్క ముర్రుపాలు పట్టాలని, ఆయన సూచించారు. శిశువుకు కావాల్సిన పోషక మరియు రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారా మాత్రమే అందుతాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మత్తమాల పీహెచ్‌సీ వైద్యురాలు దివ్య, ఐకేపీ ఏపీఎం ప్రసన్నరాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శ్రీపియ, విషాలాదేవి అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్వోల వినతి

నాగిరెడ్డిపేట్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల వీఆర్వోలు మంగళవారం తహసీల్దార్ మంత్రునాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామానికి ఒక్క వీఆర్వో ఉండాల్సి ఉండగా అన్నీ గ్రామాలకు ప్రభుత్వం వీఆర్వోలను నియమించలేదన్నారు. దీంతో ఒక్కో వీఆర్వో మూడు, నాలుగు గ్రామాలకు ఇన్‌చార్జీలుగా విధులు నిర్వహించాల్సివస్తుందన్నారు. గ్రామాల్లో వీఆర్వోల కార్యాలయాలు కాని, తమ ప్రయాణ ఖర్చులు, స్టేషనరి ఖర్చులు కాని ప్రభుత్వం ఇవ్వడం లేదని, దీంతో తమ సమస్యలను పరిష్కరించాలని వారు తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి శేఖర్ పాల్గొన్నారు.

గాంధారిలో..

గాంధారి: వీఆర్వోల న్యాయమైన దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండలంలోని వీఆర్వోలు తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వీఆర్వోల న్యాయమైన సమస్యలు పరిష్కారం కాక ధీర్ఘకాలికంగా మనోవేధనతో ప్రభుత్వ విధులు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వానికి రెవెన్యూ శాఖకు మంచి పేరు ప్రకృతులు తెస్తున్నామన్నారు. వీఆర్వో కార్యాలయాల భవనాల నిర్మాణం చేపట్టి ఫర్నిచర్, స్టేషనరీ ఇవ్వాలన్నారు. వీఆర్వోలకు డిజిటల్, ల్యాగిన్, సమగ్ర భూ సర్వే నిర్వహించి రెవెన్యూ రికార్డులను అదునికరించాలి. మూడు వేల జనాభాకు ఒక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసి వీఆర్వోలను నియమించాలన్నారు.

మల్లన్న ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలోని మల్లన్న ఆలయంలో మంగళవారం లక్ష బిల్వార్చన, జల కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సహస్ర జల కుంభాభిషేకం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, అఖండ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులు కొత్త కుండలతో శివ లింగంపై నీళ్లు పోసి వర్షాలు కురవాలని దే వున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వా ర్డు సభ్యులు నీలం సుధాకర్, నిట్టు మురళి, మహిజా స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కాసర్ల రవీందర్, ప్రతినిధులు సాయిలు, బాలస్వామి, లింగం, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

ఎల్లారెడ్డి టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని కోరుతూ మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేతలు ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టబద్రత కల్పిస్తామని చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం ఆ విషయాన్ని పెడచెవిన్న పెట్టారని అన్నారు. ప్రస్తుతం బీజేపీ వర్గీకరణను చేపట్టకపోతే వచ్చే ఎన్నికలలో పార్గీకి వ్యతిరేఖంగా పనిచేస్తామని హెచ్చరించారు. 10న జిల్లా కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పద్మారావు, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

‘రూ.41 లక్షలతో ప్లాట్ ఫామ్‌ల నిర్మాణం’



మార్కెట్ కమిటీలో సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గీతా

గాంధారి: మార్కెట్ కమిటీ యార్డులోని రైతులకు ప్లాట్‌ఫామ్ నిర్మాణాలకు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి రూ.41లక్షలను మంజూరు చేశారని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీతా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధారి మార్కెట్ యార్డులో డైరెక్టర్లతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రైతుల కోసం నిర్మించిన గోదాం సరిపోవడం లేదని మరోక గోదాంను మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలరన్నారు. రైతులకు కావాల్సిన పనులపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోతిరాం నాయక్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అంతంపల్లిలో రైతు సమగ్ర సర్వే

భిక్కనూరు: మండలంలోని అంతంపల్లి గ్రామంలో రెవిన్యూ అధికారులు మంగళవారం రైతు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల వద్దకు ఇంటింటికి తిరుగుతూ భూ వివరాలను, ఆధార్‌కార్డు వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు గ్రామాల్లో రైతు సర్వే పూర్తైందని, ప్రస్తుతం అంతంపల్లి, తిప్పాపూర్, ర్యాగట్లపల్లి గ్రామాల్లో సర్వే కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు బూదయ్య, షాన్‌హాజ్‌బేగం, నరేష్ పాల్గొన్నారు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.

సందడే సందడి


ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి







ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

సీఎం బహిరంగ సభకు భారీ కసరత్తు

❖ నిజామాబాద్ జిల్లాలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి ఈటల, పోచారం



సీఎం సభ ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న డీఐజీ శివశంకర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఉత్తర తెలంగాణ జిల్లా వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఈనెల 10న నిర్వహించే బహిరంగ సభ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు భారీ కసరత్తు చేస్తున్నారు. తమ నియోజకవర్గాల నుంచి భారీగా జనాలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాలతో పాటు ఇతర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ మండలవారీగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. సీఎం సభ విజయవంతానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు జిల్లాలో ఉండి ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 10న పోచంపాడ్ వద్ద నిర్వహించే సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై ఉన్న వరద కాలువ వద్ద ఆయన పునర్జీవ పథకం కోసం నిర్మించిన పైలాన్‌కు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి ప్రాజెక్టు పరిశీలిస్తూ పోచంపాడ్ వద్ద ఏర్పాటు చేసే సభకు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతారు. ప్రతిపక్ష ఆరోపణలు, ప్రాజెక్టు రీడిజైన్‌ల తర్వాత నిర్వహిస్తున్న సభ ద్వారా రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు పలు అంశాలను సీఎం కేసీఆర్ ప్రస్తావించనున్నారు. ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న పథకాలను వివరించనున్నారు. ఈ సభకు జనాన్ని ఎక్కువగా నిజామాబాద్, కరీంనగర్ పూర్వ జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లా నుంచి ఎక్కువగా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జిల్లాలో పోచంపాడ్‌కు దగ్గరగా ఉండటం వల్ల ఎక్కువ మందిని ఇక్కడి నుంచే తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు కావాల్సిన వాహనాలను ఇప్పటికే సమకూర్చారు. ఈ సభ కోసం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గం పరిధిలో సమావేశాలు నిర్వహించారు. సీఎం సభ ఏర్పాట్లు, సభకు తరలివెళ్లే గ్రామాల ప్రజలపై చర్చించారు. ఆయా మండలాలకు ఇన్‌చార్జిలు పెట్టడంతో పాటు మండల వారీగా తరలించే విధంగా ఏర్పాట్లను చేశారు. నిజామాబాద్, బోధన్‌లో జరిగిన నియోజకవర్గాల సమావేశంలో మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆర్మూర్‌లో జరిగిన సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి వాహనాల ద్వారా వచ్చే వారికి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తమ నియోజకవర్గాలలో ఇచ్చిన టార్గెట్లకు మించి జనాన్ని తరలించే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం సభకోసం 5లక్షల మందిని తరలించేందుకు నిర్ణయించారు. ఈ సభ కోసం దగ్గరగా ఉన్న జిల్లాల నుంచి ఎక్కువగా తరలించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా పరిధిలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డిల నుంచి అత్యధికంగా సభకు వచ్చే ఏర్పాట్లను చేస్తున్నారు. నిర్మల్ జిల్లా పరిధిలో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల నుంచి, జగిత్యాల జిల్లా నుంచి జగిత్యాల, కోరుట్ల, సిరిసిల్లా జిల్లా వేములవాడ నియోజకవర్గం నుంచి ఈ సభకు ఎక్కువగా వచ్చే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఎమ్మెల్యేలకు ఎక్కువగా లక్ష్యాలను కూడా ఇచ్చినట్లు తెలిసింది. వీటితోపాటు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గాల నుంచి ఎక్కువగా తరలిరానున్నారు. వరంగల్ రూరల్, వరంగల్ జిల్లా అర్బన్ నుంచి మాత్రం ఓమోస్తారు జనం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి ఉదయం 11గంటల వరకు పోచంపాడ్‌కు చేరుకునే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. వాహనాల రూట్‌లతో పాటు నిలిపే స్థలాలను కూడా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మండల నేతలకు వివరిస్తున్నారు. దూరంగా ఉన్న వారిని ఉదయమే బయలుదేరే విధంగా ఏర్పాట్లను చేశారు. సీఎం కేసీఆర్ సభ కావడంతో ఎమ్మెల్యేలు, నేతలు సమన్వయంతో ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వాతావరణం సహకరిస్తే భారీ ఎత్తున ఈ సభకు జనం హాజరయ్యే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. సభకు ఒకేరోజు సమయం ఉండటంతో ఆయకట్టు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఏర్పాట్లను పూర్తి చేశారు. సభ ఇన్‌చార్జి ఈటల రాజేందర్ ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ తీసుకోవల్సిన చర్యలపై చర్చిస్తున్నారు. ఎస్సారెస్పీ వద్ద సభ స్థలిని పరిశీలించడంతో పాటు అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షం వస్తే ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌తో పాటు సభస్థలిని పరిశీలించారు. ఈ సభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో మంగళవారం చర్చించారు.

యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు..

సీఎం సభ కోసం యుద్ధప్రాతిపదికన పోచంపాడ్ వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం శంకుస్థాపన చేసే వరద కాలువ పైలాన్ పనులను దాదాపు కొలిక్కి తెచ్చిన అధికారులు అదే రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సభ జరిగే ప్రాంతంలో వందల మందిని మొహరించి పనులు చేస్తున్నారు. టెంట్లు వేయడంతో పాటు వాహనాలు నిలిపే స్థలాల వద్ద చదును చేస్తున్నారు. వర్షం వచ్చినా సభకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా కంకర, మట్టిని వినియోగిస్తున్నారు. జేసీ రవీందర్‌రెడ్డి పోచంపాడ్ వద్దనే ఉండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. సీఎం సభ అధికారికంగా నిర్వహిస్తుండటంతో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. జిల్లాలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక శాఖ, పోలీస్, ఇరిగేషన్, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రవాణ, అటవీశాఖతో పాటు ఎస్సారెస్పీ అధికారులు ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. రెవెన్యూ శాఖ తరపున నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్‌తో పాటు పది మంది తహసీల్దార్లు, వంద మంది వీఆర్‌వోలను సభస్థలం వద్ద వివిధ పనుల కోసం నియమించారు. వీరితో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులను కూడా సీఎం కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లా శాఖల హెచ్‌వోడీలు కూడా ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అన్ని శాఖల అధికారులు సీఎం కార్యక్రమానికి అందుబాటులో ఉండాలని నిజామాబాద్ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

భారీ బందోబస్తు..

సీఎం సభ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1,500 మంది పోలీసులతో ఈ బందోబస్తు కొనసాగిస్తున్నారు. సీఎం సభకు భారీగా జనం తరలివచ్చే అవకాశం ఉండటంతో ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది పోలీసులను ఎస్సారెస్పీ వద్ద నియమించారు. సీఎం శంకుస్థాపన చేసే పైలాన్ వద్ద కూడా బందోబస్తును ఏర్పాటు చేశారు. రేంజ్ డీఐజీ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ ఆధ్వర్యంలో ఈ బందోబస్తు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర కూడా నేడు జిల్లాకు రానున్నారు. వీరితో పాటు ఇంటలిజెన్స్ అధికారులు కూడా జిల్లాకు చేరుకున్నారు. పోలీసులకు తగు సూచనలు చేస్తున్నారు. భారీ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం రాక కోసం పోచం పాడ్ వద్ద సభాస్థలి వద్ద హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. స్టాండ్‌బైగా డిచ్‌పల్లి పోలీస్ బెటాలియన్‌లో కూడా హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. వాహనాల కోసం పలు ప్రాంతాల్లో ఏర్పాట్లను చేశారు. వీఐపీ వాహనాల కోసం రామాలయం వద్ద ఏర్పాట్లను చేశారు. నిర్మల్ నుంచి వచ్చే వాహనాల కోసం దూద్‌గాం వద్ద వాహనాలను నిలిపేందుకు స్థలాలను ఏర్పాటు చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల మీదుగా సభస్థలి చేరుకునే వాహనాల కోసం నెహ్రూనగర్‌కాలనీ, సోన్‌పేట్, పోచంపాడ్ ఎక్స్‌రోడ్ వద్ద పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి సభకు వచ్చేవారు నడిచి వెళ్లే విధంగా రోడ్లను సిద్ధం చేశారు. సీఎం సభ కోసం పోచంపాడ్ వద్ద 80 ఎక రాల విస్తీర్ణంలో ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం ప్రసంగించే బహిరంగ వేదికలో ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు, ఇతర సీనియర్ నేతలు కూర్చునే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. కింది భాగంలో ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సహకార సంఘాల చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కూర్చునే విధంగా గ్యాలరీలో ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. సభ సజావుగా జరిగే విధంగా మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సభ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభాస్థలి వద్ద ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా అధికారులు తెలిపారు.

నిజామాబాద్ జిల్లాకు నేడు సీఎం రాక

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ బుధవారం రాత్రే నిజామాబాద్ జిల్లాకు చేరుకోనున్నారు. ఈ విషయాన్ని మంగళవారం అధికారులు ధ్రువీకరించారు. అధికారికంగా సీఎం పర్యటన వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు రాకున్నా.. వారికి అందిన సమాచారం ప్రకారం హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం బస చేసే గెస్ట్‌హౌస్ పరిసరాలను చదును చేస్తున్నారు. జిల్లా అధికారులకు అందిన సమాచారం ప్రకారం.. బుధవారం సాయంత్రం 9గంటల ప్రాంతంలో ఎస్సారెస్పీ గెస్ట్‌హౌస్‌కు సీఎం చేరుకునే అవకాశం ఉంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు గెస్ట్‌హౌస్‌ను పరిశీలించి నాలుగు సూట్‌లను సీఎం కోసం ముస్తాబు చేస్తున్నారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లి నుంచి రోడ్డు మార్గం గుండా సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి రాత్రి 8.30 గంటల నుంచి 9గంటలలోపు ఎస్సారెస్పీకి చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. సీఎంతో పాటు మంత్రులు, అధికా రులు కూడా వస్తారని సమాచారం. సభ కాగానే హెలిక్యాప్టర్ ద్వారా నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లే విధంగా ఈ ఏర్పాట్లను చేసినట్లు తెలుస్తోంది. 11న ఉప రాష్ట్రపతిగా వెంకయ్యానాయుడు ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో హాజరయ్యేందుకు 10వ తేదీ సా యంత్రమే సీఎం ఢిల్లీ వెళ్తారని, అందుకోసమే సీఎం కేసీఆర్ బుధవారం రాత్రే నిజామాబాద్ జిల్లాకు రానున్నట్లు అధికారులు తెలిపారు.

సంక్షేమ పథకాలపై పన్ను వేయొద్దని కోరినా కేంద్రం పట్టించుకోలేదు

● రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పన్ను వేయొద్దని జీఎస్‌టీ కౌన్సిల్‌కు తమ వాదన వినిపించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆరోపించారు. నిజామాబాద్‌లో మంగళవారం ఆయన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున 33 అభ్యంతరాలను జీఎస్టీ కౌన్సిల్‌లో ఇచ్చామన్నారు. ఒకటి కూడా పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎరువులు, బీడీ పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమపై పన్నులు పెంచొద్దని కోరామన్నారు. జీఎస్టీ ఎంపవర్ట్ కమిటీ, జీఎస్‌టీ కౌన్సిల్‌లో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించినా పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర హక్కులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు తాము ఎక్కడా కేంద్రంతో రాజీ పడలేదన్నారు. అభివృద్ధి పనులకు మాత్రమే మద్దతు ఇస్తున్నామని తెలిపారు. జీఎస్టీ అమలుపై రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఒక్కోక్క రాష్ట్రంలో ఒక్కోక్క పరిశ్రమ ఉందన్నారు. మన రాష్ట్రంలో బీడీ పరిశ్రమపై ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ రాష్ట్రంతో పాటు రాజస్థాన్‌లో ఎక్కువగా ఉందన్నారు. జీఎస్టీ 18 శాతం ఉండటం వల్ల ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలపై సుమారు 18 వేల కోట్లకు పైగా భారం పడుతుందన్నారు. దీనిలో సగం వాటా రాష్ట్రానికి వస్తుండగా మిగతా సంగం కేంద్రానికి వెళ్తుందన్నారు. జీఎస్టీ అమలు అయ్యేంతవరకు ఏ వస్తువులకు పెంచుతున్నారు, ఏ వస్తువులకు తగ్గిస్తున్నారో చెప్పలేదన్నారు. తన కొడుకు వివాహం, ప్రస్తుతం సీఎం సభ ఏర్పాట్లలో బిజీగా ఉండటం వల్లనే జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి మంత్రి కేటీఆర్ వెళ్లారన్నారు. ఆ సమావేశానికి ఎవరూ వెళ్లిన ప్రభుత్వ అభిప్రాయం మాత్రమే చెబుతారన్నారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే ఈ విషయాన్ని ఇష్యూ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తరపున ఏ మంత్రి అయినా కేంద్రం పిలిచే సమావేశాలకు వెళ్లవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలు మానుకోవాలన్నారు. జీఎస్టీ వల్ల సంక్షేమ పథకాలకూ పన్నులు కట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.

పునరుజ్జీవ పథకాన్ని సంవత్సరంలోపు పూర్తి చేస్తాం..
- మంత్రి పోచారం

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం పనులను సంవత్సరంలోపు పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పోచంపాడ్‌లో జరిగే బహిరంగ సభను ఐదు లక్షల జనంతో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు కావాలనే ఆరోపణలు చేస్తున్నాయన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించింది తమ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్, టీడీపీల పాలనలో రైతుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో ఒకవైపు కరువు, మరోకవైపు వరద ఉందని మంత్రి అన్నారు. మహారాష్ట్రలో వర్షాలు లేక ఎస్సారెస్పీ ప్రస్తుతం నిండడం లేదన్నారు. గోదావరి ద్వారా ప్రతీ సంవత్సరం 1,600 టీఎంసీలకు పైగా నీళ్ల సముద్రంలో వృధాగా వెళ్తున్నాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్‌కు లోబడి కాళేశ్వరం ప్రాజెక్టుకు చేపట్టారన్నారు. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం ద్వారా ప్రతీరోజు ఒక టీఎంసీ చొప్పున 60 టీఎంసీల నీటిని తరలిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలు ఈ పథకంతో సస్య శామలమవుతాయన్నారు. ఈ పథకం పనుల కోసం 1,050 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. కాళేశ్వరంలోని మెడిగడ్డ వద్ద చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా మొదట ఎల్లంపల్లి, అక్కడి నుంచి మిడ్‌మానేరుకు ఈ నీటిని తరలిస్తామన్నారు. మిడ్‌మానేరు వద్ద 35 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేసి నీటిని ఎత్తి పోస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీచైర్మన్ దఫేదార్‌రాజు, ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, మేయర్ ఆకుల సుజాతతో పాటు పార్టీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఈటల

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభ గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల సహకారంతో ... స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆదారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రైతులతో సీఎం ముఖాముఖి!

● త్వరలోనే కామారెడ్డి జిల్లా రైతులతో సీఎం కేసీఆర్ సమావేశం ● ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం ● జిల్లాలో 100 రైతు వేదిక భవనాలు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: రైతుల సమస్యలు.. పంటలను ఎలా సాగు చేయాలి.. పండించే పంటలకు ఎలాంటి మద్దతు ధర కేటాయించాలి...... ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న సంక్షేమఫలాలను ఎలా ఉపయోగించుకోవాలని అనే దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రైతులతోనే చర్చించనున్నారు. రైతులతో సీఎం కేసీఆర్ ముఖాముఖి నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి 100 మంది చొప్పున రైతుల జాబితాను ప్రభుత్వం సేకరిస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి వందమంది అనుభవజ్ఞులైన రైతుల జాబితాను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేసి రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్‌కు పంపించారు. ఈ రైతులతో త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖాముఖి నిర్వహించనున్నట్లు సమాచారం. త్వరలోనే ముఖాముఖి తేదీలను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. అదే విధంగా జిల్లాలో 100 రైతు వేదిక భవనాలను నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల నిర్మాణానికై స్థల సేకరణలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు.

జిల్లాలో 85శాతం రైతు సమగ్ర సర్వే..

పంట సాగు మొదలు ధరల నిర్ణయం వరకు రైతులను సంఘటితం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలకు అనుగుణంగా వ్యవసాయశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ పాటికే రైతు సమగ్ర సర్వేద్వారా ఒక అంచనాకు వచ్చిన అధికారులు రైతుల సంఖ్య, సాగు విస్తీర్ణం పంటల సాగు వంటి వివరాలకే సమగ్రంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. జిల్లాలో సమగ్ర సర్వే దాదాపు 85శాతం పూర్తయిందని జిల్లా అధికారులు చెబుతున్నారు. ఆయా వివరాలను మా భూమి, మా పంట యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. రైతు సమగ్ర సర్వే పూర్తి కాగానే వచ్చే సంవత్సరం నుంచి రూ.8 వేల పంట పెట్టుబడి పథకాన్ని ప్రభుత్వం అమలుచేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

100 మంది రైతుల జాబితా సిద్ధం..

రైతు సమాఖ్యల ఏర్పాటు సన్నాహకంగా సీఎం కేసీఆర్ జిల్లా రైతులతో ప్రత్యేక సమావేశానికి అధికారులు


[illegible]

సీఎం కేసీఆర్ ముఖాముఖికి ఎంపికైన రైతుల జాబితా ఇదే..

ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే సీజన్ నుంచి 24 గంటల విద్యుత్ సరఫరా, వచ్చే సంవత్సరంలో రూ.8వేల పంట పెట్టుబడుల కోసం క్షేత్రస్థాయిలో పథకాలను పక్కాగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులతో నేరుగా చర్చిస్తూ మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి భావిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. ప్రతీ జిల్లా నుంచి 100 మంది రైతులను ఎంపిక చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 100 క్లస్టర్‌ను వ్యవసాయశాఖ ఏర్పాటు చేసింది. ఈ క్లస్టర్లలోనికి ఒక్కో రైతును ఎంపిక చేసి వందమంది అనుభవజ్ఞులైన రైతుల జాబితాను సిద్ధం చేశారు. రైతులకు సంబంధించిన పూర్తి వివరాలతో జాబితాను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు జిల్లా అధికారులు పంపించారు.

ప్రత్యేక కమిటీల ఏర్పాటుకు చర్యలు ..

కామారెడ్డి జిల్లాలో 4,39,618మంది రైతులు ఉండగా, 5,41,524హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. పంటల వారీగా పంట కాలనీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగానే గ్రామ కమిటీ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీల్లోని వారిని రిసోర్స్ పర్సన్‌లుగా ఏర్పాటు చేసి వారి ద్వారా రూ.8వేల పెట్టుబడి రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రిసోర్స్ పర్సన్‌లు క్షేత్రస్థాయిలో రైతులు ప్రతీ సంవత్సరం, ఖరీఫ్, రబీలో ఎన్ని పంటలు పండిస్తున్నారో పరిశీలిస్తున్నారు. తర్వాత రైతుల ఖాతాలో పెట్టుబడి డబ్బులు జమ చేయనున్నారు. ఈ పథకం పక్కాగా జరిగితే జిల్లాలోని రైతులకు ఎంతో ఊరట కలుగనుంది.

రైతు వేదిక భవనాల నిర్మాణానికి ఏర్పాట్లు

రైతుల సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు, పంటల సాగుపై శిక్షణకై, పండించిన పంటను, సబ్సిడీ ఎరువులను నిల్వ చేసేందుకు వీలుగా రైతు వేదిక భవనాలను నిర్మించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో క్లస్టర్ వద్ద రైతు వేదిక భవనాలను నిర్మించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆయా జిల్లాల సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రతీ క్లస్టర్‌కు ఒక రైతు వేదిక భవనం ఉండేలా జిల్లాలోని వంద క్లస్టర్లకు వంద భవనాలను నిర్మించనున్నారు. ఒక్కో రైతు వేదిక భవనానికి ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించనుంది. ఈ భవనాల నిర్మాణానికై అర ఎకరం స్థలం ఇవ్వాలంటూ వ్యవసాయశాఖ అధికారులు కలెక్టర్ ద్వారా రెవెన్యూ శాఖ అధికారులకు లేఖ పెట్టారు. ప్రస్తుతం స్థలం సేకరణలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. స్థలాలు ఖరారు కాగానే పూర్తి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని కామారెడ్డి జిల్లా అధికారులు తెలిపారు.

కరుణించిన వరుణుడు!

⬥ ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన చిరు జల్లులు ⬥ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: ఈ సీజన్‌లో ముందస్తుగా తొలకరి పలకరించినప్పటికీ ఆ తర్వాత భారీ వర్షాలు పడలేదు. నెల రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు వేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. దీంతో వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షపు జల్లులు రైతుల్లో కొంత ఆశలు రేపాయి. ముఖ్యంగా వాడి పోతున్న ఆరుతడి పంటలకు ఈ జల్లులు జీవం పోసినట్లు అయ్యింది. వరి పంటలు మాత్రం భారీ వర్షాలు కురుస్తే గానీ గట్టెక్కే పరిస్థితి కనబడడం లేదు. కామారెడ్డి జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న జల్లులతో రైతుల్లో ఆశలు నెలకొంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అ త్యధికంగా గాంధారి మండలంలో 40.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

22 మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదు..

కామారెడ్డి జిల్లాలో సోమవారం రాత్రి, మంగళవారం ముసురుతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలోని 22 మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా గాంధారి మండలంలో 40.4. మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బాన్సువాడలో 22.8 మిల్లీమీటర్లు, సదాశివనగర్‌లో 25.6 మిల్లీమీటర్లు, బీర్కూర్‌లో 8.4 మిల్లీమీటర్లు, పిట్లంలో 4.2 మిల్లీమీటర్లు, మాచారెడ్డిలో 5.2 మిల్లీమీటర్లు, నిజాంసాగర్‌లో మిల్లీమీటర్లు, ఎల్లారెడ్డిలో 13.6మిల్లీమీటర్లు, నాగిరెడ్డిపేటలో 4.2 మిల్లీమీటర్లు, కామారెడ్డిలో 7.4 మిల్లీమీటర్లు, బిచ్కుందలో 9.0మిల్లీమీటర్లు, మద్నూర్‌లో 8.4మిల్లీమీటర్లు, లింగంపేట్‌లో 34.4మిల్లీమీటర్లు, తాడ్వాయిలో 35మిల్లీమీటర్లు, దోమకొండలో 3.6 మిల్లీమీటర్లు,, జుక్కల్‌లో 10.4మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

'ఆరుతడి'కి జీవం..

నెల రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. జిల్లాలో పంటలు ఎండిపోతున్న తరుణంలో జల్లులు కురవడంతో ఆరుతడి పంటలకు జీవంపోసినట్లు అయింది. జిల్లాలో ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, సోయా, పప్పు దినుసుల పంటలను రైతులు అధిక మొత్తంలో వేశారు. మొక్కజొన్న 32,764 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 63,226 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. పత్తి సాధారణ విస్తీరణం 32,360 ఎకరాలైతే ఇప్పటి వరకు 49,781 ఎకరాల విస్తీర్ణంలో సాగవుతున్నాయి.



భారీ వర్షాలు పడితేనే వరికి ఊపిరి..

జిల్లాలో వేసిన వరి నారు మళ్ళు ఎండుముఖం పట్టాయి. ఈ వరి పంటకు చ దురు మదురు వర్షాలు మేలు చేకూర్చాలని రైతులు ఆశిస్తున్నారు. భారీ వర్షాలు పడితే గానీ గట్టెక్కే పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు. భారీ వర్షాలు పడితే వరి పంటకు మేలు జరుగుతుందని రైతులు తెలిపారు.



'ఆది' నుంచీ అదే వేదన!

- కనీస హక్కులకు నోచుకోని అడవిబిడ్డలు
- విద్య, వైద్యం మౌలిక వసతులకు దూరం
- మనుగడ కోసం తప్పని పోరాటం
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



అడవుల్లో పుట్టి, అడవుల్లో బతుకుతున్న ఆదివాసులు అభివృద్ధికి ఆమడదూరంలో అలమటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా నేటికీ కనీసహక్కులకు నోచుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నా గిరిజనుల దరిచేరడం లేదు. అధికారుల అవినీతి, దళారుల దోపిడీ, మైదాన ప్రాంతవాసుల ఆధిపత్యంతో అడవిబిడ్డలు నేటికీ దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నారు. సరైన విద్య, వైద్యం, మౌలిక వసతులు కానరాక అవిద్య, ఆకలి, రోగాలతో అల్లాడుతున్నారు.

◆ జన్నారం/ఉట్నూర్

● అడవులే ఆయువుపట్టుగా..

అడవులే ఆయువుపట్టుగా గిరిజనులు తరతరాలుగా తమ జీవితాలను నెట్టుకొస్తున్నారు. దట్టమైన అడవులు, గుట్టల నడుమ విసిరివేసినట్లుగా కనిపించే గూడాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో బతుకుతున్నారు. సరైన రోడ్లు, వంతెనలు లేక వర్షాకాలంలో బాహ్యప్రపంచానికి దూరంగా కాలం వెళ్లదీస్తున్నారు. విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు ఎడ్లబండ్లపై తీసుకురావాల్సిన దుస్థితి. ఈక్రమంలో పోయిన ప్రాణాలకు లెక్కలేదు. సరైన పోషకాహారం కరువై, రక్తహీనతతో పెద్దసంఖ్యలో తల్లీ బిడ్డల మరణాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారుల అవినీతి, దళారుల దోపిడీతో సంక్షేమ పథకాలు గిరిజనులను చేరడం లేదు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల నడుమ కూడా గిరిజనులు తమవైన సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు.

● ఆదుకోని ఐటీడీఏ

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉట్నూర్ కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటుచేసి నాలుగు దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసుల జీవన విధానంలో ఎలాంటి మార్పునూ తీసుకురాలేకపోయింది. అడవి బిడ్డల అభివృద్ధి కోసం ఐటీడీఏ రూపొందిస్తున్న ప్రణాళికలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నేటికీ అటవీ ఉత్పత్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొన్నది. వాటికి గిట్టుబాటు ధర కల్పించడంలో జీసీసీ విఫలమవుతున్నది. సంక్షేమ పథకాల అమలులో దళారుల జోక్యం ఎక్కువైంది. అధికారుల అవినీతి తోడుకావడంతో గిరిజనుల అభివృద్ధి అటకెక్కింది.

● 1994లో తొలిసారి..

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

● ఇదీ నేపథ్యం..

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన 1994 ఆగస్టు 9న జెనీవాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల ప్రతినిధులతో వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ప్రపంచ దేశాలన్నీ ఆదివాసుల సంరక్షణకు కృషి చేయాలని, ఆదివాసుల హక్కులు, సంస్కృతీసంప్రదాయాలకు రక్షణ కల్పించాలనే తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. అప్పటి నుంచి ఏటా ఆగస్టు9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నారు.

● దేశంలో 300 ఆదివాసీతెగలు..

దేశంలో మొత్తం 300 ఆదివాసీ తెగలున్నాయి. వీరు ఏకంగా 120 రకాల భాషలు మాట్లాడుతారు. ఇంకా గుర్తించని అనేక భాషలు వీరి సొంతం. తెలంగాణలోని మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గోండు, నాయక్‌పోడ్, పర్ధాన్, తోటి, కొలాం, అంధ్, చెంచు, కోయ, కొండ రెడ్లు, గొత్తికోయ మొదలైన ఆదివాసీ తెగలున్నాయి. వీటిని రాజ్యాంగంలోని 342 అధికరణ ప్రకారం గుర్తించారు.

● అమలుకు నోచని 1/70, పీసా చట్టాలు

షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఫలితంగా ఆదివాసీ జిల్లాగా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవిబిడ్డల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఓ పక్క సింగరేణి ఓపెన్‌కాస్టు బొగ్గుగనుల వల్ల తిర్యాణి ప్రాంతంలోని కైరిగూడ, డోర్లీ, దంతన్‌పల్లి, దేవాయిగూడ, పల్లంగూడ, ఆరెగూడెం, బోరిగం మొదలైన ఆదివాసీ గ్రామాలు కనుమరుగయ్యాయి. అన్నీ బొందల గడ్డలుగా మారిపోయాయి. ఇప్పటికీ గిరిజనులకు చాలాచోట్ల నష్టపరిహారం అందలేదు. వారంతా దుర్భర జీవితం గడుపుతున్నారు. ఒకప్పుడు పచ్చగా కళకళలాడిన గూడాలన్నీ ప్రస్తుతం బొందల గడ్డలుగా మారి పోయాయి. కవ్వాల టైగర్‌జోన్ పేరుతో ప్రభుత్వం 1100 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జన్నారం, కడెం, ఖానాపూర్, ఉట్నూర్ ప్రాంతంలో 40 నుం చి 50 గ్రామాల వరకు ఖాళీ చేయించే చర్యలు మొదలుపెట్టింది. కానీ వారికి సరైన పునరావాసం కల్పించడంలో విఫలమ వుతున్నది. దీంతో నిర్వాసితులైన గిరిజనుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

అధికారుల అవినీతి తోడుకావడంతో గిరిజనుల అభివృద్ధి అటకెక్కింది.

● గాడితప్పిన పాలన..

జిల్లాల పునర్విభజనతో ఆదివాసుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్, నాలుగు జిల్లాలుగా విడిపోయింది. ఉట్నూర్ ఐటీడీఏకు ప్రాజెక్టు అధికారిగా ఉన్న ఆర్వీ కర్ణన్‌ను ప్రభుత్వం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా నియమించింది. ఆయనే ప్రస్తుతం ఐటీడీఏకు ఇన్‌చార్జి పీఓగా పనిచేస్తున్నారు. పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ఏడాది కాలంగా ఐటీడీఏ పాలన గాడితప్పింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పర్యవేక్షణ కరువైంది. ఐటీడీఏలో హార్టికల్చర్, సెరీకల్చర్, అగ్రికల్చర్, చిన్ననీటిపారుదల కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. ఏజెన్సీలో సాగునీటి కల్పన కోసం ఏర్పాటుచేసిన చిన్ననీటి పారుదలశాఖ కార్యాలయాన్ని ఎత్తివేయడంతో కొత్త ప్రాజెక్టుల రూపకల్పన ఊసే లేకుండా పోయింది. ఉట్నూర్‌లోని జిల్లా మలేరియా కార్యాలయాన్ని కూడా ప్రభుత్వం జిల్లాకేంద్రానికి తరలించింది. ఫలితంగా ఏజెన్సీ గ్రామాల్లో ప్రబలుతున్న జ్వరాలపై అధికారులకు పట్టింపు కరువైంది. గిరిజన గ్రామాల్లో సురక్షిత నీరు అందించడంలోనూ సర్కారుకు శ్రద్ధ కరువైంది. ఫలితంగా కలుషిత నీరు తాగుతున్న గిరిజనులు తరుచూ అంటువ్యాధుల బారిన పడుతున్నారు. ర్యాపిడ్ ఫీవర్ సర్వే ప్రారంభించినప్పటికీ వైద్య బృందాలకు కావాల్సిన వాహనాలను సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో రెండో దఫా ప్రారంభించిన ర్యాపిడ్ ఫీవర్ సర్వే కోసం ఆటోలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఏజెన్సీలో అమలుకావడం లేదు.

● కనీస విద్యకు దూరం..

మారుమూల గిరిజన గ్రామాల్లోని పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయి. సరైన రోడ్డు, రవాణా సౌకర్యం ఉండడంలేదు. అటువంటి గ్రామాలకు వెళ్లి చదువుచెప్పేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇష్టపడడం లేదు. వారానికోసారి వెళ్లి హాజరు వేసుకొని వచ్చేవారికి లెక్కలేదు. ఫలితంగా రోజుల తరబడి పాఠశాలలు తెరుచుకోవడం లేదు. దీంతో గిరిజన చిన్నారులు కనీస విద్యకు దూరమై, బాలకార్మికులుగా మిగులుతున్నారు.

● పోడు కోసం పోరుబాట

గిరిజనులు తరతరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ జీవించేవారు. ఈ క్రమంలో తరుచూ అడవులు నరికివేసేవారు. ఏళ్ల క్రితమే అడవుల నరికివేత ఆగిపోగా, అటవీ భూములను సాగుచేసుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది గిరిజనులకు రెవెన్యూశాఖ ద్వారా పట్టాలు ఇచ్చింది. కానీ ఇప్పుడు హరితహారం పేరిట అటవీశాఖ అధికారులు గిరిజనుల ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం వివాదాస్పదమవుతున్నది. తరతరాలుగా సాగుచేసుకుంటున్న భూముల్లో అడుగుపెడితే కేసులు నమోదు చేస్తుండడంతో అడవిబిడ్డలు రోడ్డెక్కుతున్నారు. పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తున్నా సర్కారు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.



● వర్షాకాలంలో మరణమృదంగం..

వర్షాకాలం వచ్చిందంటే చాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి జ్వరాలు, వివిధ రోగాలతో పెద్దసంఖ్యలో గిరిజనులు మృత్యువాతపడుతున్నారు. స్థానికంగా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండకపోవడం, వ్యాధులపై అవగాహన లేకపోవడం, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, వాగులపై వంతెనలు లేకపోవడంతో గ్రామాలు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడం, ఏ రోగమయినా దానికదే తగ్గిపోతుందనే అతివిశ్వాసంతో ఏ యేటికాయేడు మృతుల సంఖ్య పెరుగుతున్నది. ఉట్నూర్ ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు వెళ్లాలంటే నేటికీ కాలినడకే శరణ్యం. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి. 108 వెళ్లలేదు. ఫలితంగా వర్షాకాలం వ్యాధులబారిన పడితే ప్రాణాలు కోల్పోవడం పరిపాటిగా మారింది. టైగర్‌జోన్ పరిధిలో 36 గ్రామాలు దట్టమైన అటవీ ప్రాంతంలోనే ఉన్నాయి. వీటిని విడతలవారీగా తరలించాలన్న ఆలోచనలతో అటవీ శాఖ అధికారులు ఉన్నప్పటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నారు. పరిహారం అందజేత, పునరావాస కల్పనలో ప్రభుత్వం విఫలమవుతున్నది. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు షెడ్యూల్ ప్రాంతంలో పీసా, 1/70 అటవీ హక్కుల చట్టం ప్రకారం తిర్యాణి, కైరిగూడ, డోర్లీ, దంతల్‌పెల్లి, ఏవాయి గూడెం, పల్లంగూడ, బోరిగాంలాంటి గ్రామాల ప్రజలకు అటవీ హక్కుల కింద భూములివ్వాలని పోరాడుతున్నా లాభం లేకుండా పోతున్నది.

● ఆదుకోని ఐటీడీఏ

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉట్నూర్ కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటుచేసి నాలుగు దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసుల జీవన విధానంలో ఎలాంటి మార్పునూ తీసుకురాలేకపోయింది. అడవి బిడ్డల అభివృద్ధి కోసం ఐటీడీఏ రూపొందిస్తున్న ప్రణాళికలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నేటికీ అటవీ ఉత్పత్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొన్నది. వాటికి గిట్టుబాటు ధర కల్పించడంలో జీసీసీ విఫలమవుతున్నది. సంక్షేమ పథకాల అమలులో దళారుల జోక్యం ఎక్కువైంది. అధికారుల అవినీతి తోడుకావడంతో గిరిజనుల అభివృద్ధి అటకెక్కింది.



ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం





తడకలు అల్లుతున్న ఆదివాసీ గిరిజనుడు



అధికారికంగా నిర్వహించాలి

-ఆత్రం తిరుపతి, తుడుం దెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షుడు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. ఏజెన్సీలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించి, వేడుకలు జరిపించాలి. ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం పక్కా ప్రణాళికలు రచించి, అమలు చేయాలి.



ప్రభుత్వాలు మారినా మారని బతుకులు

-కనక సుగుణ భుజంగ్‌రావు, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసుల బతుకులు మారడం లేదు. ఆదివాసీ మహిళల సంక్షేమం కోసం ఐటీడీఏలో మహిళాభివృద్ధి అధికారిని నియమించాలి.. ఆదివాసీ మహిళ సంఘాలను అభివృద్ధి చేసి గ్రామ స్థాయిలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR FORUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- INOX GVK One Mall జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX MP Mall ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL - MALKAJGIRI CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్
- ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ATTAPUR ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- T² ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- MULTIPLEX BVK L.B.NAGAR విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
- ASIAN CINEMAS శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC CINEMAS ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

- పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
- SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
- SVC CINEMAS సంగీత 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
- కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

- మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
- శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
- లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
- టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
- సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
- శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
- SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
- భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
- ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
- లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
- శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
- విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
- గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

- విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
- BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
- రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
- SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
- సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
- మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
- శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
- కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
- స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
- జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
- జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
- మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
- వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax Ameerpet బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemax Shameerpet లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemax Ameerpet 10.10,1.20,7.35,10.50
Cinemax Shameerpet ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN SHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

RK Media
7799777904



ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

PRASADS - 12.45PM
PVR - 05.00PM
PVR - 01.30PM
PVR - 10.30PM
INOX - 4.30PM
INOX - 11.00PM
Cinépolis - 2.00PM
Cinépolis - 3.30PM
T ఎ/సి - 11.15AM
ASIAN - 11.00AM
ASIAN - 10.50PM
Cine Planet - 11.00AM
రామకృష్ణ - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్
మహేశ్వరి - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట
కృష్ణప్రియ - కోదాడ

N CINEMAS 9000181796

నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

బాన్సువాడ టౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు జిల్లా కన్వీనర్ హన్మండ్లు యాదవ్ తెలిపారు. ఫీజు బకాయిలు విడుదల చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, 30యాక్టును రద్దు చేయాలని పలు రకాల డిమాండ్లతో విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇంటర్వ్యూ

రేషన్ పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాం



వసీం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, నసురుల్లాబాద్

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి ?

ఆర్ఐ: మండలంలో 15రేషన్ షాపులు ఉన్నాయి. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. రేషన్ షాపులను పర్యవేక్షిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రేషన్ షాపుల ద్వారా ఏఏ సరుకులు అందజేస్తున్నారు ?

ఆర్ఐ: ప్రభుత్వం ప్రతీ నెల బియ్యం, కిరోసిన్ అందజేస్తుంది. బియ్యం కోట 1476.75 క్వింటాళ్ల, 10వేల 113లీటర్ల కిరోసిన్, లబ్ధిదారులకు అందజేస్తుంది.

ఆంధ్రజ్యోతి: సాదాబైనామా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి ?

ఆర్ఐ: మండలంలో 507 సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. 265 దరఖాస్తులను తిరస్కరించాం. 242 దరఖాస్తులను ఆమోదించాం.

ఆంధ్రజ్యోతి: నసురుల్లాబాద్ మండలంలోని పలు గ్రామాలలో మొరం తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి?

ఆర్ఐ: అక్రమంగా మొరం త్రవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. వారిపై వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తాం.

లెన్స్ స్టోరీ

చెత్త రిక్షాలను బాగు చేయించండి సారూ!



మూలన పడ్డ చెత్తరిక్షాలు

బీర్కూర్ మండలందామరంచ గ్రామ పంచాయతీలో చెత్త తరలించే రిక్షాలు మరమ్మతులకు నోచుకోక మూలన పడ్డాయి. చెత్త తరలించే రిక్షాలు గత కొన్నాళ్లుగా విశేషంగా సేవలు అందజేశాయి. అయితే చిన్నపాటి రిపేర్లు రావడంతో పంచాయతీ సిబ్బంది వాటిని రిపేర్లు చేయించకుండా అలాగే మూలన పడేశారు. దీంతో వేలాదిరూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అధికారులు స్పందించి రిక్షాలను బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. (-బీర్కూర్)

బీర్కూర్ ఇందిరా కాలనీలో సమస్యల తిష్ఠ

● బురదమయంగా కాలనీరోడ్లు ● చెత్తాచెదారం నిండి కంపుకొడుతున్న డ్రైనేజీలు ● కానరాని అధికారుల చర్యలు



ఇందిరా కాలనీలోని రహదారులు ఇలా..

బీర్కూర్: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. పేరుకు మేజర్ గ్రామపంచాయతీ అయిన గ్రామంలో ఏ మూలకు వెళ్లిన సమస్యలే దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా బీర్కూర్, ఇందిరమ్మ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకున్నాయి. దీంతోకాలనీ వాసులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రతీ వర్షాకాలం కాలనీవాసుల అవస్థలు వర్ణణాతీతం. చిన్నపాటి వర్షాలు కురిస్తే చాలు కాలనీ పూర్తిగా బురదమయంగా తయారవుతోంది. ఇదిలా ఉండగా కాలనీలో సీసీ రోడ్డు ని ర్మాణం కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిధులు కేటాయింపజేశారు. అయితే కాంట్రాక్టర్ల మధ్య గొడవలు ఉండడంతో, సీసీ రోడ్ల పనులు ఆరు నెలలుగా వాయిదా పడుతు వస్తున్నాయని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కాలనీలో గల డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరు నిలిచి ఉంటుందని దీంతో కాలనీలో దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అన్ని కాలనీల్లో రోడ్లలను, డ్రైనేజీలను శుభ్రపరిచే పారిశుధ్య కార్మికులు తమ కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. ఇక తాగునీటి సమస్య గత కొన్నాళ్లుగా తీవ్ర రూపం దాల్చిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పేర్కొంటున్నారు. కాలనీలో కుళాయిలు ఏర్పాటు చేసినా సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని వారు మండిపడ్డారు. దీనికి తోడు వీధి లైట్లు కూడా సరిగ్గా అమర్చరని నెలల తరబడి చిమ్మచీకటిలో గడపాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కాలనీపై ప్రత్యేక దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలలో రక్షాబంధన్

బీర్కూర్: నసురుల్లాబాద్ మండలం సంగెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సేవా సంఘ్ ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యక్షుడు సునీల్ రాథోడ్ సంఘ్ సభ్యులతో కలిసి పాఠశాల విద్యార్థులచే రాఖీలు కట్టించుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘ్ ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు తారాచంద్, నవీన్‌నాయక్, అశోక్, వసంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్షా బంధన్ నిర్వహిస్తున్న దృశ్యం

సుబ్రహ్మణ్య ఆలయంలో భక్తుల పూజలు

బాన్సువాడటౌన్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలోని సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5గంటల నుంచి ఆలయంలో స్వామి వారికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆవుపాలతో క్షీరాభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?

● అధ్వానంగా డైలీ మార్కెట్ టు జీపీ రోడ్డు ● ఇబ్బందుల్లో ప్రయాణికులు



బురదమయంగా మారిన రోడ్డు

బాన్సువాడ టౌన్: పట్టణ ఆధునీకరణలో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులను కేటాయించారు. అందులో భాగంగా పట్టణంలోని డైలీ మార్కెట్ నుంచి గ్రామపంచాయతి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి 6లక్షల రూపాయల నిధులు కూడా మంజూరయ్యాయి. రోజులు గడుస్తున్నప్పటికీ సీసీ రోడ్డు నిర్మాణం మాత్రం జరగడం లేదు. దీంతో ఈ రోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాలు అడపదడప కురుస్తుండడంతో ఈ రోడ్డుపై చాలా గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే ఇబ్బందులు పడక తప్పదు. కొంతమంది వాహనదారులు గుంతల కారణంగా గాయాలపాలైనట్లు కూడా సమాచారం. అయినప్పటికీ అధికారుల్లో మాత్రం కించెత్తయిన చలనం కలగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని మిగతా కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణాలు చకచక జరిగిపోతుంటే ఇక్కడ మాత్రం పనులు మొదలు పెట్టకపోవడంతో ఆంతర్యం ఏమిటిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ చూపి సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వంటగది నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

జుక్కల్: మండలంలోని కెంరాజ్ కల్లాలీ ప్రభుత్వ పాఠశాల వంటగది నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీవో బి. చందర్ నాయక్ పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయచంద్, ఈజీఎస్ పీఏ రవి, ఎస్ఎంసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

● ఆర్డీవో కార్యాలయం ముందు విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన



డీఏవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విభాగంలో ఉర్దూ మీడియం విద్యార్థులకు లెక్చరర్ల కొరత ఉండడంతో తరగతులు కొనసాగడం లేదని వెంటనే లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని నెలలుగా లెక్చరర్ల కొరత ఉండడంతో సరైన విద్య అందకపోవడంతో విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే లెక్చరర్ల పోస్టులు భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని డీఏవో వెంకట్‌రావుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హైమద్, ఉబైద్, వసీం, ఇర్ఫాన్, షహబాజ్, ఖలీం వార్డుసభ్యులు అక్బర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

● ఎంఈవో నాగేశ్వర్‌రావు



మాట్లాడుతున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

బీర్కూర్: ఉపాధ్యాయులు పాఠశాలలకు ప్రతీరోజు సకాలంలో విచ్చేసి సమయపాలన పాటించాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని సూచించారు. పాఠశాలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, చందర్, శివరాజు, పీఆర్టీయు అధ్యక్షుడు గుండం నర్సింలు, పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

పిట్లం: మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో లయన్స్‌క్లబ్ పిట్లం శాఖవారు కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు మల్లేశం 46మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 14మందికి దృష్టిలోపం గుర్తించి వీరిని ప్రత్యేక వాహనంలో బోధన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సంతోష్, వేణుగోపాల్, గంగాప్రవీణ్, శ్రీధర్, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

లబ్ధిదారులకు చెక్కులను అందజేశాం



కాశీనాథ్, వీఆర్వో, లింబూర్

ఆంధ్రజ్యోతి: కలెక్టర్ దత్తత గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయా?

వీఆర్వో: మండలంలోని నాల్గు గ్రామాలను కలెక్టర్ దత్తత తీసుకున్నారు. అక్కడ 75శాతం మరుగుదొడ్లు పూర్తి చేశాము

ఆంధ్రజ్యోతి: మీరు ఎన్ని గ్రామాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు?

వీఆర్వో: నేను లింబూర్ వీఆర్వోగా ఉన్నాను. నాకు చిన్నటాక్లి, పెద్దటాక్లి, సిర్పూర్, చిమ్నాపూర్ ఇన్‌చార్జిగా ఉన్నాను.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో ఎంత మందికి షాదీముబారక్, కల్యాణలక్ష్మీ పథకం కింద ఆర్థిక సహాయం అందింది?

వీఆర్వో: 40మందికి షాదీముబారక్, మరో 30మంది కల్యాణలక్ష్మి అందించాం.

ఆంధ్రజ్యోతి: సాదాబైనామాల దరఖాస్తులు ఎన్ని వచ్చాయి?

వీఆర్వో: సాదాబైనామాల కింద 10 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో రెండు పూర్తి చేశాం మిగతా 8 తిరస్కరించాము.

లెన్స్ స్టోరీ

అధ్వానంగా అంగన్‌వాడీ పరిసరాలు



కేంద్రం ఆవరణలో మురికి ఉన్న దృశ్యం

మద్నూర్ మండలంలోని మారుమూల గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలు అధ్వానంగా ఉంటున్నాయి. రాచూర్ అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో ఉన్న మురికి కూపమే సాక్ష్యం. ఈ గ్రామంలో మినీ అంగన్‌వాడి కేంద్రం పక్కనే మురికి కూపం ఉండడంతో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారు. దోమలు, ఈగలు పిల్లలు తినే ఆహారంపై వాలి, అనారోగ్యా నికి గురి చేస్తున్నాయి. సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

(- మద్నూర్)

ఎండిపోతున్న పంటలు.. ఆందోళనలో రైతులు

మద్నూర్: ఎటువంటి నీటి వనరులు లేకుండా వర్షంపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న మండల రైతులకు పక్షం రోజులుగా వరుణుడు మొహం చాటేయడంతో పంటలు వాడిపోయి రైతన్నలు అయోమయంలో ఉన్నారు. ఖరీఫ్‌లో వరుణదేవుడు కరుణించి ముందస్తుగా వర్షాలతో ఊరించినా ప్రస్తుతం వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు తమ పంటలను చూసి కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈసారి ఆశించిన మేర వర్షాపాతం నమోదు కాకపోవడంతో చెరువులు పంటలు వెళవెళబోతున్నాయి. జూన్ మృగశిర కార్తె సీజన్ ప్రారంభంలో వర్షాలు కురిసాయి. దీంతో రైతులు పంటలు వేసి నెల రోజులు దాటుతుంది. పెసరా, మినుము పూత దశకు రావడం, పక్షంరోజుల నుంచి వర్షాలు కురవక రైతులు వాడిపోతున్న పంట, రాలిపోతున్న పూతను చూసి ఆందోళన చెందుతున్నాడు. గత ఏడాది పంటలు చేతి కొచ్చిన సమయంలోనే అకాల వర్షాలతో పంట నష్టపోగా ఈసారి మళ్లీ అదే పునరావృతం అవుతుందా అని అయోమయంలో ఉన్నారు. గత ఏడాది పత్తి పంట వేయని రైతులు ఈసారి పూర్తి పంటతో పాటు 25వేల ఎకరాల్లో సోయాపంట సాగు చేశారు. పెసరా, మినుము పంటలైతే మరో నెలరోజుల్లో చేతికోస్తుంది. వర్షాలు లేక పూత దశకు వచ్చిన పెసర, మినుము పూత రాలిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈసారి ఖరీఫ్ ప్రారంభంలో ముందస్తుగా ఆశించనమేర వర్షాలు కురిసి ఆశలు రేకిత్తించడంతో రైతులు ఆనందంగా ఉండి, పంటలు సాగు చేశారు. కానీ కొద్దిరోజులుగా వర్షం జాడలేక పోవడంతో పంటలు వాడి పోతున్నాయి. నిత్యం ఆకాశంలో దట్టంగా మబ్బులు కమ్ముకువస్తున్నా చినుకు రాల్చకపోవడంతో నిలువెల్లా కళ్లతో ఆకాశాన్ని చూస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురవకపోతే పంటలు ఎండిపోయి అప్పుల పాలు కాక తప్పదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



మద్నూర్ మండలంలో వాడిపోతున్న సోయాపంట

వర్షమే మాకు ఆధారం..



నీటి వనరులు లేని మా పంటలకు వర్షమే ఆధారం పక్షం రోజుల నుంచి వర్షాలు లేక పంటలు వాడిపోతున్నాయి. ప్రతీ ఏడాది వర్షం అధికమైనా, అత్యల్పమైన పెట్టుబడులు నష్టపోయి అసలుకే నష్టం కలుగుతుంది.

-బండి విఠల్, రైతు

ఏ చెరువు, కుంట చూసినా చుక్క నీరు లేదు...



ఈ పాటికే భారీ వర్షాలు పడి చెరువు, కుంటలు నిండాల్సింది, కానీ వర్షాలు లేక చెరువుల్లో చుక్క నీళ్లు లేవు. మృగశిర కార్తె అయినా వారం రోజుల్లో వర్షాలు కురవడంతో పంటలు సాగు చేశారు. పక్షం రోజులైంది. వర్షం లేక పంటలు వాడిపోతున్నాయి.

- అవారి సంతోష్, రైతు

'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి'

పిట్లం: జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఎళ్లవేళల కృషి చేస్తానని కామారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన అధ్యక్షుడు లచ్చిరాం అన్నారు. ఆయనకు మంగళవారం పిట్లం మండలం రాంపూర్ కలాన్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, మండల కార్యవర్గ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సీపీఎస్ విధానం రద్దు చేసి జీపీఎఫ్ విధానం అమలు, మెమో నం 26559ను రద్దు చేసి జీవో నం 342ను పునరుద్ధరించేలా, హాడక్ వసి పదాన్ని తొలగించి పదోన్నతి కల్పించాలని, 2015-16 విద్యాసంవత్సరం వేసవికాలం సెలవుల్లో మధ్యాహ్న బోజనం పథకం అమలు చేయడానికి 50రోజులు పని చేసిన ప్రధానోపాధ్యాయులకు ఈఎల్ఎస్ మంజూరు చేయుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భూపాల్‌సింగ్, వేణు, శ్రీను, ఆనంద్, గోపాల్, జావిద్, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన

- పిట్లం ఎంఈవో దేవీసింగ్

పిట్లం: మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన కొనసాగించాలని ఎంఈవో దేవిసింగ్ అన్నారు. ఆయన మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతీరోజు ప్రధానోపాధ్యాయులు 10:10గంటలకు మధ్యాహ్న భోజనం వివరాలు ఎస్ఎంఎస్ చేయాలి. విద్యావాలంటరీలకు హాజరు ఇవ్వాలి. హరితహారం మొక్కలు సంరక్షించాలి, 3ఆర్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రోగ్రేస్ రికార్డులు, సీఆర్‌పీల వద్ద తీసుకోవాలని, విద్యార్థులకు వారానికి 3 గుడ్లు అందించాలి, బడి-బాట విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలి, ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించాలి, విద్యార్థులకు నట్టల నివారణ మందులు వేయించాలని ఎంఈవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌బాబు, విఠల్, హుల్యా , సంతోష్‌రెడ్డి, నగేష్, పరమేశ్వర్ రెడ్డి, సీఆర్‌పీలు క్రిష్ణంరాజు, హైమద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జయభేరి మోగిస్తోంది

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అహ్మద్




సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బీర్కూర్: రాబోయే 2019ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయభేరి మోగిస్తుందని బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌శ్రేణులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బుధవారం యూత్ కాంగ్రెస్ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్‌పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసుల బాల్‌రాజ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోగునారాయణ, నాయకులు ఆరీఫ్, శ్రీనివాస్, సానెపు గంగారం, రాచప్ప, గట్క వీరేశం, దొంతురాం కాశీరం, కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల సర్వేను పకడ్బందీగా చేయాలి

- ఆర్డీవో రాజేశ్వర్

బీర్కూర్: భూమి రికార్డుల నవీకరణ సర్వేను పకడ్బందిగా చేయాలని ఆర్డీవో రాజేశ్వర్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలలోని మిర్జాపూర్ దుర్కి, పోశెట్టిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న రైతు సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అధికారులు రైతుల పట్టాపాసుబుక్కు, భూ విస్తీర్ణం, తదితర అంశాలకు సంబంధించి రెవెన్యూ పహానీల్లో పరిశీలన చేయాలన్నారు. సర్వే పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్, నసురుల్లాబాద్ తహసీల్దార్లు కిష్ట్యానాయక్, సంజయ్‌రావ్, వీఆర్వో అంజు, ఉమారాణి, ఆర్ఐ వసీం, డీటి ఉమలత, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో

డ్రగ్స్-యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

పిట్లం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి డ్రగ్స్-యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. అలాగే కళాశాలలో జూనియర్, సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయకూడదని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విజయేందర్‌రెడ్డి, రాజు, రాజారం, రామకృష్ణ,సురేష్, రంజిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా
2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం
3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి
4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది
5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు
6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్
7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్
8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి
9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.
10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్
11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.
12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంథొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది
2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంథొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది
12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్:
www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
   1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
   3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
   1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1) మొదటి చార్టర్ చట్టం - 1793
   2) రెండో చార్టర్ చట్టం - 1813
   3) మూడో చార్టర్ చట్టం - 1883
   4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
   1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
   1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
   3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
   1) నెహ్రూ
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) సుభాష్ చంద్రబోస్
   4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
   1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
   1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
   3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
    1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
    1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
    3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1856 2) 1857
    3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
    1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
    3) విలియం బెంటింగ్
    4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
    1) రవీంద్రనాథ్ ఠాగూర్
    2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) సుభాష్ చంద్రబోస్
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
    1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
    3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
    1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
    3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
    1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
    3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
    1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
    3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
    1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
    3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
    1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
    1) దాదాబాయి నౌరోజీ
    2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
    3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
    1) 1909 చట్టం 2) 1813 చట్టం
    3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
    1) లార్డ్ మెకాలే 2) మార్లే
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
    1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
    1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
    1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
    3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
    1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
    3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



    1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
    1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
    3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
    1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
    3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
    1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
    1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
    1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
    3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
    1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
    3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
    4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
    1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
    3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
    3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
    1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
    3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
    1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2
2) 3	10) 3	18) 2
3) 1	11) 2	19) 1
4) 4	12) 3	20) 3
5) 1	13) 2	21) 3
6) 3	14) 2	22) 4
7) 2	15) 2	23) 4
8) 3	16) 1	24) 4

25) 1	34) 3	43) 3
26) 1	35) 1	44) 1
27) 3	36) 2	45) 3
28) 2	37) 3	46) 3
29) 2	38) 3	47) 2
30) 1	39) 3	48) 2
31) 2	40) 3	49) 1
32) 4	41) 1	50) 3
33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

పోటీ పరీక్షల్లో..

విజయం సాధిస్తామనే పట్టుదల, ఆలోచన ఉండాలి

● ఎస్టీ తెగల విచారణ సంఘం చైర్మన్ డాక్టర్ చెల్లప్ప



మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చెల్లప్ప



సమావేశంలో పాల్గొన్న పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తామనే పట్టుదల, ఆలోచన ఉండాలని డాక్టర్ చెల్లప్ప అన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం అధ్యయనంతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ చాలాబాగా పని చేస్తున్నాయని, షెడ్యూల్ తెగల ఎంక్వైరీకమిషన్ చైర్మన్ డాక్టర్ ఎస్.చెల్లప్ప పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మంచిర్యాలలోని బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను సందర్శించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమపాఠశాలలను సందర్శించి అందరుబా గా చదువుకోవాలని, ప్రతిరోజూ జనరల్ నాలెడ్జ్‌కు చెందిన రెండు సమాచారాలను తెలుసుకోవాలని, ఈ విధంగా చేయడం వల్ల సంవత్సరాంతం వరకు అనేక విషయాలు తెలుస్తూనే ఉంటాయని, విషయ పరిజ్ఞానంతో పోటీ పరీక్షలకు వెళ్లడం వల్ల ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జనవరి 11న గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని, అవి ఏ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించాయో తెలుసుకోవడం జరిగిందన్నారు. చదవాలంటే మనోస్థయిర్యం, సంకల్పంతో పాటు ఆత్మస్థయిర్యం ఉండాలని, ప్రతీరోజు విషయ పరిజ్ఞానంతో పాటు నేర్చుకున్న దానిని పూర్తిగా అర్థం చేసుకొని అవగాహనకు రావాలన్నారు. కొన్ని విషయాల్లో నేరుగా నేర్చుకున్న దానిని రిహార్సల్ చేసుకోవాలని, దీని వల్ల మరింత పదునుతో ముందుకు వెళ్తామని డాక్టర్ చెల్లప్ప అన్నారు. విద్యార్థులు తమలోని ఆత్మశక్తిని వాడుకొని పూర్తి స్థాయిలో యూపీఎస్సీ పరీక్షల్లో విజయం సాధిస్తామనే దృక్పథంతో ఉం డాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు సన్నద్ధం కావాలన్నారు. స్టడీ సర్కిల్‌కు హాజరైన పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన సలహాల, సూచనల రూపంలో సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి ప్రియాంక, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గంగరాం, సహాయ అధికారి చంద్రమౌళి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల లయన్స్ క్లబ్‌కు..

అవార్డుల పంట

మంచిర్యాల టౌన్ : 2016-17 సంవత్సరానికిగాను జిల్లా స్థాయిలో మంచిర్యాల లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట పండింది. జిల్లా ఉత్తమ క్లబ్‌గా మంచిర్యాల లయన్స్‌క్లబ్ ఎంపికైంది. ఉత్తమ అధ్యక్షునిగా వి శ్రీనివాసరావు, అవుట్ స్టాండింగ్ కార్యదర్శిగా వి వీరాస్వామి, అవుట్ స్టాండింగ్ జోన్ చైర్‌పర్సన్‌గా ఎస్ సూర్యనారాయణ, ఉత్తమ జిల్లా కో-ఆర్డినేటర్‌గా సిరిపురం శ్రీనివాస్, ఉత్తమ చైర్‌పర్సన్‌లుగా వి మధుసూధన్‌రెడ్డి, ఎన్ వెంకటేశ్వరరావు, గుండా శ్రీనివాస్, ఉత్తమ కమిటెడ్ లయన్‌గా ఎం వరప్రసాదరావు, ఉత్తమ కమిటెడ్ జిల్లా మెంటర్‌గా ఎం రామాంజనేయులు, ఉత్తమ కమిటెడ్ జీఎల్‌టీ మెంబర్‌గా పి. హనుమంతరావు, కో-ఆర్డినేటర్‌గా వి. వినయ్‌కుమార్, కోర్ టీం మెంబర్‌లుగా ఇరుకుల్ల ఆనంద్, చెట్ల జనార్దన్, కోశాధికారిగా వి వెంకటేశ్వరరావు, జోన్ మెంబర్‌షిప్ అడ్వయిజర్‌గా కె భాస్కర్‌రెడ్డిలు ఎంపికయ్యారు. పాఠశాలల దత్తత, నూతన లయన్స్‌క్లబ్ శాఖల ఏర్పాటు, ఇతర అంశాల పట్ల ఈ అవార్డులు లభించినట్లు సభ్యులు తెలిపారు.




తమకు వచ్చిన అవార్డులతో లయన్ సభ్యులు

సీసీ కెమెరా చూపు ఎటువైపు...

ప్రధాన కూడళ్ల వద్ద నేరాలు ఘోరాలు రికార్డు చేసి నిందితులను పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణ లోపభూయిష్టంగా మారింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా చూపు ఎటువైపుందో చూస్తే ఆశ్చర్యపోక తప్పదు.

(ఆంధ్రజ్యోతి, నిర్మల్ ఫొటో గ్రాఫర్)



గాంధీచౌక్‌లో ఎటువైపు చూస్తుందో తెలియని సీసీ కెమెరా

గూడెంగుట్ట సత్యాదేవుని ఆలయ హుండీ లెక్కింపు

● దేవాలయానికి రూ. 1,25,201 ఆదాయం



గూడెం ఆలయంలో హుండీని లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

దండేపల్లి : శ్రావణ మాస పౌర్ణమి పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెం గుట్ట శ్రీసత్యనారాయణస్వామి దేవాలయానికి రూ. 1,25,201 ఆదాయం సమాకురినట్లు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ గోవర్ధన వెంకటస్వామి, ఆలయ నిర్మాహణాదికారి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు వెల్లడించారు. గూడెం ప్రధానాలయంలో మంగళవారం రోజున దేవదాయ ధర్మదాయశాఖ నిర్మల్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. శ్రావణమాస పౌర్ణమి సందర్బంగా భక్తులు స్వామికి కానుకలుగా వేసిన ఆదాయం రూ. 73,960 రాగా, పౌర్ణమి రోజున ఆలయానికి వ్రతాలు, రసీదులు, ప్రసాదలు, ఇతరముల ద్వార వచ్చిన ఆదాయం రూ. 51,241,తో కలిపి మొత్తం రూ. 1,25,201 ఆదాయం దేవస్థానికి వచ్చిందన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ సినియర్, జూనియర్ అసిస్టెంట్లు రమణారావు, కెవి సత్యనారాయణ, ఆర్ ఆంజయ్య, వేద పారాయణదారులు ఆలయ అర్చకులు కంప్యూటర్ ఆపరేటర్, ఆలయ సిబ్బంది, శ్రీ సత్యనారాయణ స్వామి సేవా సమితి కన్వీనర్ చిటుమల్ల శంకర్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

గూడెంలో సంప్రోక్షణ పూజలతో తెరుచుకున్న ఆలయం

శ్రావణ శుద్ధ పౌర్ణమి రోజు, శ్రావణ నక్షత్రం, మకర రాశిలో చంద్రగ్రహణం ఎర్పడటంతో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో గూడెం గుట్ట శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానాన్ని మూసివేశారు. మోక్ష చంద్రగ్రహణం వీడటంతో మంగళవారం ఉదయం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయాన్ని తెరిచారు. ఈ సందర్బంగా స్వామి ఆలయంలో పవిత్ర గోదావరి నీటితో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలతో సంప్రోక్షణ చేసి, శుద్ధి పుణ్యహావాచనం అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనానికి అనుమతినిచ్చారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు



గుండి గ్రామంలో కప్పతల్లి ఆట ఆడుతున్న గ్రామస్థులు

రెబ్బెన : రెబ్బెన మండలం వంకులం గ్రామంలో మూడు రోజులుగా వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రత్యేకంగా గ్రామస్తులందరు గ్రామ సమీపంలోని పెద్దవాగుకు వెళ్లి బిందెలలో నీరు తీసుకువచ్చి గ్రామంలోని దేవతామూర్తులకు నీటితో అభిషేకం చేశారు. ఈ సందర్బంగా మహిళలు వర్షాలు కురువాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వర్షాబాయి, విమల, కమల, గౌరుబాయి, పార్వతి, నాగయ్య, నానాజి, తిరుపతి, రవి, ప్రదీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం : వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పంటలు ఎండిపోయాయి. దీంతో మంగళవారం మండలంలోని ఐనం గ్రామంలో వర్షాలు కురియాలని గ్రామదేవతలైన పోచమ్మ, భీమన్నలకు జలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవతలకు జలాభిషేకం చేస్తే వర్షం కురుస్తుందన్న నమ్మకంతో గ్రామాల్లో రైతులు, ప్రజలు వర్షాల కోసం పూజలు చేస్తున్నారు.

గుండిలో వర్షం కోసం కప్పతల్లి ఆటలు

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామంలో మంగళవారం గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆటలు ఆడారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో రోకలికి కప్పను కట్టి నీళ్ల చల్లుకుంటూ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాబిరే రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో

వృత్తి శిక్షణ కోర్సులు

● శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గానూ వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీజీఎం పర్సనల్ కిరణ్ తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్(డీటీపీ), ఫాస్ట్ ఫుడ్, క్యాటరింగ్, సారీరోలింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, మగ్గం, రెక్జిన్, లెదర్ బ్యాగుల మేకింగ్, మోటర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇందులో టైలరింగ్ కోర్సులు 4, బ్యూటిషియన్ కోర్సులు 2, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు 2, కంప్యూటర్(డీటీపీ)2, ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్ 2, సారీ రోలింగ్ 2, స్పోకెన్ ఇంగ్లీష్ 2, మగ్గం వర్క్స్ 1, రెగ్జిన్, లెదర్ బ్యాగ్ మేకింగ్ 2, మోటర్ డ్రైవింగ్ 2కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతీయువకులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.